# " శ్రీ సేవ "

**ఆన్‌లైన్ ఆధ్యాత్మిక మాస పత్రిక**


సంపుటి : 1

సంచిక : 9


**డిసెంబర్ మాస స్పెషల్**

**ధనుర్మాస వ్రత శుభాకాంక్షలు**







||౷|| శ్రీ సేవా ఫౌండేషన్ ||౷||

H.No. 3-4-829/A/1, First Floor, Barkatpura Chaman, BJP Office Lane, Hyderabad

Phone , 040- 27550134, 9849272353

E-mail ID: sreesevafoundation@gmail.com

www.sreeseva.org, www.manjulasree.com



ఆండాళ్ రంగనాథుడు



## మొదటి పాశురము :

"మార్గతి త్తింగళ్ . . . "

మార్గళిత్తింగళ్ మదినిఱైన్ద నన్నాళాల్
నీరాడ ప్పోదువీర్ పోదుమినో నేరిళైయీర్ !
శీర్ మల్గుమ్ ఆయ్ప్పాడి శెల్వ చ్చిఱుమీర్ కాళ్
కూర్ వేల్ కొడున్దొళిలన్ నన్దకోపన్ కుమరన్
ఏరార్న్ద కణ్ణి యశోదై యిళం శింగమ్
కార్ మేని చ్చెంగణ్ కదిర్ మదియమ్బోల్ ముకత్తాన్
నారాయణనే నమక్కే పఱైతరువాన్
పారోర్ పుగళ ప్పడిన్దేలో రెమ్బావాయ్

అనేక సంపదలతో తులతూగుతున్న వ్రేపల్లెలో - భగవానునికి సేవలు చేయడమే మా సంపద అని భావిస్తూ , అటువంటి సేవయే ఆభరణములుగా ధరించిన ఓ బాలికలారా . . . ! ఎంత మంచి రోజులివి . . . ! మనమేమి ధనుర్మాస వ్రతం ప్రారంభించటానికి తిథి, వార, వర్జ్యాలు చూసికొని ముహూర్త నిర్ణయం చేసికొని మనమీ వ్రతాన్ని ప్రారంభించడం లేదు. మసమా చూస్తే మార్గశీర్షమాసం నిండు పున్నమి రోజులు. ఈ వాక్యం ద్వారా మంచి పని చెయ్యాలంటే సంకల్పం కలిగిన మరునిమిషమే దానిని మొదలుపెట్టాలి అనే దివ్యమైన సందేశాన్ని ఆండాళ్ తల్లి మనకు అందిస్తుంది. ఈ మొదటి పాశురంలో అంతేకాదు, "మాసానాం . . మార్గశీర్షోహం" - అని సాక్షాత్తు గీతాచార్యుడు తానే సాక్షాత్తుగా మార్గశీర్షమాసమును - అని చెప్పాడంటే ఇది ఎంతటి పుణ్యాల మాసమో మనం అర్థం చేసికోవచ్చు.

అంతేకాదండి . . . ! మా . . . అంటే అమ్మ అని అర్థం. శుభప్రదమైన లక్ష్మీకటాక్షం అపారంగా ప్రవహించే మాసమిది.

ఆండాళ్ తల్లి పిలుస్తుంది తన సఖురాండ్రందరిని " ఓ స్నేహితులారా ! శ్రీకృష్ణ అనుభవమనే సరస్సులో స్నానం చేయుటకై కదలిరండి. ఇంతేకాదు సుమా ! స్నానం చెయ్యడమే ప్రయోజనంగా రండి అని ఆహ్వానిస్తుంది. దీనిని బట్టి మనకర్థమవుతుంది, ధనుర్మాస వ్రతం యొక్క

ప్రధాన ప్రయోజనం భగవంతుణ్ణి పొందడం అనేక సంపదలతో తులతూగుతున్న నందవ్రజంలోని విలక్షణమైన ఆభరణాలు ధరించిన పడతులారా ! అని ఆండాళ్ తల్లి పిలుస్తుంది అంటే అర్థం నందవ్రజంలోని గోపికలు ఎంతటి ఐశ్వర్యవంతులో అర్థం అవుతుంది. అయితే మనం ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటుంది. అదేమంటే ఐశ్వర్యం అంటే మనం అనుకునేటటువంటి నగలు నాణ్యాలు కావు. భగవత్ సేవా భావనయే ప్రధాన ఐశ్వర్యం అని అర్థం చేసుకోవాలి.

నందగోపుడు తన కుమారుడైన శ్రీకృష్ణుని కాపాడుకొనుట కొరకై నిరంతరం క్రూరమైన "వేల్" అను ఆయుధమును ధరించి క్రూరముగ తిరగాడుతూ ఉన్నాడు. అట్లు తండ్రి వద్ద వినయవిధేయలతో కూడిన చిన్నారి కృష్ణుడు విశాలమైన నేత్రసంపద కలిగిన యశోద తల్లి వద్ద మాత్రం సింహపు పిల్లవలె చిందులేస్తూ ఉన్నాడట. ఇలా ఆడిపాడే చిన్నారి కన్నయ్యే నీలమేఘ శ్యాముడైన స్వామి, సూర్య చంద్రులే నేత్రములుగా కల్గిన స్వామి .. అతను మరి ఎవ్వరో కాదు నారాయణుడే సుమీ అని ఆండాళ్ తన స్నేహితులకు బోధిస్తుంది. అట్టి నారాయణుడు మన వ్రతమునకు కావలసిన "పర" అను వాయిద్యమును తప్పక ఇస్తాడు. జనులందరు పొగడునట్లు ఈ వ్రతములో చేరండి స్నేహితులారా ! అని ఆండాళ్ తల్లి మొదటి పాశురములో తన సందేశాన్నిస్తుంది.

## ఒకటవ పాశురం - ప్రశ్నలు సమాధానములు



**1). తిరుప్పావైను ఆండాళ్ లక్ష్మీనారాయణులను స్మరిస్తూ ప్రారంభించినట్లుగా పెద్దలు చెప్తుంటారు. అది ఎక్కడ కన్పిస్తుంది ?**

జ. 'మార్గళిత్తింగళ్' అను మొదటి పదంలోని మొదటి అక్షరం 'మా' అనునది. 'మా, రమ, ఇందిర, లోకమాత' ఇవన్నీ లక్ష్మీ అమ్మవారికి గల పేర్లు. "మాసానాం మార్గశీర్షోహం", అని భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ తాను, సాక్షాత్తుగా మార్గశీర్షమాసమును అని చెప్పుకున్నాడు. కనుక మార్గళి అను పదంలోనే లక్ష్మీనారాయణులు ఇరువురిని స్మరిస్తూ తిరుప్పావైని ప్రారంభించింది అండాళ్ తల్లి.

**2). ఆండాళ్ వ్రతము చేయుటకు మార్గళిమాసమునే ఎందుకు ఎన్నుకున్నది ?**

జ. ఒక రోజులో పొద్దుటే కల బ్రాహ్మీముహూర్తము ఎటువంటి సత్వగుణ ప్రభావము గలదో, సంవత్సరములో మార్గశీర్ష మాసము అటువంటి ప్రభావం కలది.

3). మార్గశీర్షమాసము అన్ని మాసములకంటే గొప్పది. ఎట్లు ?

జ. (అ) సాక్షాత్తు భగవంతుని రూపము కనుక - (మాసానాం మార్గశీర్షోహం)

(ఆ) భగవానుని పొందించే మాసాలు ఎన్ని ఉన్నా ఇది అన్నిటికీ శీర్షస్థానమైనది (తలమానికమైనది) అని అర్థం.

4). నన్నాళాల్ అంటే మంచి రోజు అని అర్థం. ఏది అసలైన మంచిరోజు ?



జ. భగవంతుని ప్రేమగా స్మరించిన క్షణమే మంచి క్షణము. భగవంతుని పొందాలి, సేవించాలి అని మన మనసులో పడినరోజే మంచిరోజు.

అంతేగానీ మనం అనుకున్నట్లుగా డబ్బు సంపాదించడం, పదవులు పొందడం, హోటళ్ళు, పార్కులు, సినిమాలు, సరదాలు మొదలైనవి అనుభవించడం కాదు. అంతేకాదు - అనుకోకుండా ఈ రోజు నిండుపున్నమి. మంచి పనులు మొదలుపెడితే మంచి కాలం దానంతటదే వస్తుందని ఆండాళ్ చెబుతుంది.



5). స్నానము చేయుట అనగా నేమి ? ఎందుకు చేయవలెను ?

జ. స్నానమంటే శరీరశుద్ధి, భగవత్‌గుణ స్నానమంటే ఆత్మశుద్ధి, ఇక్కడ రెంటినీ చెప్తుంది ఆండాళ్.

6) అందరూ అలంకరించుకొని స్నానానికి రండి అంటుంది ఆండాళ్. స్నానానికి వెళ్తూ అలంకరించుకోవటమేమిటి ?

జ. భక్తి, జ్ఞాన, వైరాగ్యములు అనే ఆభరణాలతో రండి అని పిలుస్తుంది.



7) తల్లి వద్ద శ్రీకృష్ణుడు ఎలా ఉంటాడుట ?


జ. తండ్రి దగ్గర విధేయుడుగా ఉన్నా తల్లి దగ్గర మాత్రం సింహం పిల్లలా మీద మీదకు దూకుతాడట.

8) ప్రతి పాశురం చివరలో ఉండే "ఏలో రెమ్బావాయ్" అనగా నేమి ?

జ. ఏల్ - ఓర్ - ఎమ్ - పావాయ్ - ఏలో రెమ్బావాయ్ నఅగా మేము చేయు వ్రతమునకు రండి జనులారా ! అని అర్థము.



# మొదటి పాశురము



## రెండవ పాశురము :

"వైయత్తు . . ."

వైయత్తు వాళ్వీర్‌కాళ్! నాముమ్ నమ్ పావై క్కు
శెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో, పాఱ్కడలుళ్
పైయత్తుయిన్ఱ పరమ నడిపాడి,
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి
మైయిట్టెళుతోమ్ మలరిట్టు నాముడియోమ్
శెయ్యాదన శెయ్యోమ్ తీక్కుఱళై చ్చెన్ఱోదోమ్,
ఐయముమ్ పిచ్చెయు మాన్దనైయుమ్ కైకాట్టి,
ఉయ్యుయాఱెణ్ణి యుకన్దేలో రెమ్బావాయ్.

ఈ రెండవ పాశురములో ధనుర్మాస వ్రతం చెయ్యడానికి పాటించవలసినటువంటి నియమాలను (విధి నిషేధములను) తెలియచేస్తుంది అండాళ్.

ఈ భూమండలంలో ఆనందాన్ని పొందాలి అనే కోరిక కల్గిన వారల్లారా ! అంటూ సంబోధిస్తూ ఈ వ్రతం చెయ్యడానికి కావలసినటువంటి ప్రధాన యోగ్యత కుల, మత, లింగ బేధాలు కావని, ఆనందాన్ని అనుభవించాలి అనే కోరిక కల్గిన ఏ జీవి అయినా ఈ వ్రతాన్ని పాటించవలసిందేనని ఆండాళ్ సందేశం ఇస్తుంది.

మేము చేయు ఈ వ్రతమునకు విధి, విధానములను చెప్తున్నాము వింటున్నారా అని మరొక్కసారి మనల్ని వ్రత శ్రవణంలో నిమగ్నమవునట్లుగా ప్రేరేపిస్తుంది అండాళ్ తల్లి. పాలకడలిపై నిదానంగా నిద్రపోవుచున్న పరాత్పరుని యొక్క పాదములను గురించి పాడతాం ! అంతేకాదు నేతిని, పాలను స్వీకరించము అని చెప్పుట ద్వారా భగవత్ ద్యానమునకు ఆటంకమును కల్గించే భోగ వస్తువులను దరిచేరనివ్వము అని ఆండాళ్ వ్రత నియమాలను మనకు బోధిస్తూ ఉంది. అంతేకాక ప్రాత: కాలమునే స్నానం చెయ్యడం ఈ వ్రతంలో చాలా ముఖ్యమైన నియమం. స్వామి యొక్క విరహముతో ఆండాళ్, మిగిలిన గోపికలు ఇలా అలకసాగిస్తున్నారు, స్వామీ ! నీవు మమ్ములను దరిచేర్చుకునే వరకు మేము కాటుక ధరించము. నీవే మమ్ములను కటాక్షించి సాక్షాత్తుగా కాటుకను మాకు ధరింపచెయ్యాలి. అలాగే నీవే వచ్చి మా జడలలో పూలు ముడిచితే కాని మేము పూలు ధరించము. ఇంతేకాక పెద్దలు చెయ్యని కార్యములను చెయ్యము, ఇతరులకు బాధించు చెడ్డమాటలను పనికట్టుకొని ఒకరి వద్దకు

పోయి చెప్పము. జ్ఞానాధికులైన వారికి సత్కారములను చేస్తాము. బీదలకు అనేక దానధర్మములను చేస్తాము. ఈ సందేశం ద్వారా ఆండాళ్ ఒక గొప్ప సందేశాన్ని మనకందిస్తుంది. మనకంటే అధికులైన వారికి కాని, బీదలకు గాని మనమేదైన వస్తువు ఇచ్చేటప్పుడు వారికి తృప్తి కలుగునట్లుగా వారికి అవసరమైనటువంటి వస్తువులను మనం ధాన ధర్మాలను చెయ్యాలనీ, మనకు పనికిరానివి ఇతరులకిచ్చే సంస్కృతిని విడనాడాలని ఆండాళ్ చక్కని సందేశాన్నిస్తుంది. ఈ పాశురంలో, ఇట్టి పనులను ఆచరించుటయే ఉజ్జీవనకు చక్కని సోపానాలు కనుక అందరు సంతోషముతో ఈ వ్రతమును చెయ్యడానికై కదలిరండి అని ఆండాళ్ తల్లి ఈ రెండవ పాశురములో సందేశానిస్తుంది.

## రెండవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). మార్గళి వ్రతం చేయడానికి కావలసిన అర్హతలు, యోగ్యతలు ఏమిటి ?**

జ. ఎవరైతే ఈ లోకంలోనూ, పరలోకంలోనూ ఆనందమయ జీవితం కావాలని కోరుకుంటారో వారందరూ ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు. అందుకే ఆండాళ్ "వైయత్తు వాళ్వీర్గాళ్" - - (ఈ భూమండలంలో సుఖాలు పొందాలనుకునే వారలారా !) అని సంబోధించినది.



**3). ఈ వ్రతంలో పాటించవలసినవి ఏవి ? మానవలసినవి ఏవి ?**

### పాటించవలసిన అంశములు

అ) పెద్దల శ్రీసూక్తులు వినుట (కేళీరో)

ఆ) స్వామిని కీర్తించడం (పార్కడలుళ్ ... పాడి)



ఇ) ప్రాత:కాలమునే స్నానం చేయడం (నాట్కాలే నీరడి)

ఈ) జ్ఞానాధికులకు శక్తి కొలది సన్మానములు చేస్తాము (ఐయ్యముం - అన్దనైయుంకైకాట్టి)

ఉ) ఆర్తులకు, బీదలకు శక్తికి తగినట్టుగా దానములు చేస్తాము. (పిచ్చెయుం - ఆన్దనైయుం కైకట్టి)

ఊ) ఉజ్జీవింపగోరు పనులనే చేస్తాము (ఉయ్యుమారెణ్ణి)

### మానవలసిన అంశములు

అ) నెయ్యి తీసుకొనరాదు (నెయ్యుణ్ణోమ్)


ఆ) పాలు స్వీకరించరాదు (పాలుణ్ణోమ్)

ఇ) కాటుకను ధరించరాదు (మైయిట్టెళుదోమ్)

ఈ) పూలను ముడవరాదు (మలరిట్టు నాముడియోమ్)

ఉ) పెద్దలు చేయని పనులను మనము చేయకూడదు (శెయ్యాదన శెయ్యోమ్)

ఊ) ఆత్మస్తుతి, అసత్య వాక్కు ఇతరులను బాధపెట్టే మాటలు మాట్లాడగూడదు. (తీక్కురళై శెన్రు ఓదోమ్)



ఆండాళ్ చెప్పిన ఈ నియమాలను మనం జీవితాంతం కలిగి ఉంటే ఎంత ఉన్నతమైన, సుఖవంతమైన పుణ్యజీవితం గడుపుతామో కదా !



# రెండవ పాశురము

# మూడవ పాశురం :

"ఓఙ్గియులగళన్ద . . ."

ఓంగి యులకళన్ద ఉత్తమన్ పేర్ పాడి
నాంగళ్ నమ్బావైక్కుచ్చాత్తి నీరాడినాల్,
తీంగిన్ఱి నాడెల్లామ్ తింగళ్ ముమ్మారి పెయ్దు
ఓంగు పెరుం శెన్నెలూడు కయలుగళ,
పూంగువళై ప్పోదిల్ ప్పొఱివణ్డు కణ్పడుప్ప,
తేంగాదే పుక్కిరున్దు శీర్తములైపత్తి వాంగ,
క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్ పెరుమ్బశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో రెమ్బావాయ్.



ఈ మూడవ పాశురం వ్రత ఫలితాన్ని తెలియజేసే పాశురం.

ధనుర్మాస వ్రతాన్ని ఎవరైతే శ్రద్ధా భక్తులతో ఆచరిస్తారో వారికి, ఆ సమాజానికి ఎటువంటి సుసంపన్నత కలుగుతుందో ఈ పాశురములో ఆండాళ్ చాలా స్పష్టంగా చెపుతుంది.

ఇక పాశుర అర్థాన్ని చూసినట్లయితే - ఒక్కసారిగా త్రివిక్రముడిగా పెరిగి లోకములను కొలచిన పురుషోత్తముని యొక్క నామ సంకీర్తనము మేమంతా చేస్తాము. మేము ఒక వ్రతముకొరకై బయలుదేరుతున్నాము అనే ఒక వంక (వ్యాజ్యము) పెట్టి బయలు దేరుతున్నాము, కాని మా మనస్సులయందు ఏ విధమైన లౌకికమైన అపేక్ష, ఫలవాంఛ లేనేలేదు. ఒక్క భగవంతుని నామ స్మరణ చేతనే సకల విధ శుభ ఫలములు వాటంతటవే కలుగుతాయని ఆండాళ్ యొక్క ప్రధానమైన మనోగతం. ఎవరైతే ఇటువంటి దివ్యమైన వ్రతమును చేస్తారో ఆ దేశమంతా ఎటువంటి ఈతి బాధలు లేక నెలకు మూడు వానలు కురిసి అత్యంత సుభిక్షమైనటువంటి దేశమును మనం కలిగి ఉంటాము అని చెప్తుంది ఆండాళ్ తల్లి. ఇక్కడ ఒక అద్భుతమైన నైతిక జీవన విధానాన్ని ఆండాళ్ సూచిస్తుంది. నెలకు మూడు వానలు అంటే సమాజంలోని ధర్మానికి అవి ప్రతీకలు అన్నమాట. సమాజ హితానికి ప్రధాన కారణమైన ప్రభువు ధర్మం కలిగి ఉంటే సకాలంలో ఒక వర్షం కురుస్తుంది. బ్రాహ్మణుడు శుచి తప్పకుండా ఉంటే రెండవ వర్షం సకాలంలో కురుస్తుంది. స్త్రీ పతివ్రతా ధర్మాన్ని కలిగి ఉంటున్నందుకు మూడవ వర్షం సకాలంలో కురుస్తుంది. అంటే దీనిని బట్టి ఒక సమాజం సుభిక్షంగా ఉండాలి అంటే ప్రధానమైన బాధ్యత ఎవరెవరి భుజస్కందాలపై ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు.

ఈ వ్రతాన్ని ఆచరిస్తే చక్కని వానలు కురిసి బాగా ఏపుగా పెరిగిన వరి చేల మధ్య చేపలు ఎగురుతూ తుళ్లుతూ ఉంటాయి, అంతేకాక ఈ వరిచేలలో ధృడమైన, అందమైన కలువపువ్వులో గండు తుమ్మెదలో నిద్రిస్తూ ఉంటాయి. అంటూ పంట సమృద్ధి చెబుతుంది ఆండాళ్ తల్లి. ఇక పాడి సమృద్ధి ఎలాగా ఉంటుందో చుద్దాం. పాలు పితుకుటకు కొట్టములో దూరి స్థిరముగా కూర్చుని గోప బాలకులు పొదుగును ముట్టీ ముట్టగానే పాలకుండలు నిండునట్లుగా చేపుగోవులు సమృద్ధంగా ఉండవలె. గోప బాలకుని జబ్బలు కుండలను మార్చి మార్చి నొప్పి చేయవలెనే కాని గోవులు పాలధారలను స్రవించుట ఆపుటలేదు. నాటి సుభిక్షత మనమూ పొందాలంటే ఈ వ్రతాన్ని ప్రేమతో ఆచరిద్దాం.... రండి



## మూడవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). ఆండాళ్ మానవులను ఎన్ని విధాలుగా వర్గీకరిస్తుంది? దేనిని బట్టి ?**

జ. నాలుగు వర్గాలుగా.

1). ఉత్తములు :- తాము కష్టపడినా ఇతరులకు మేలు చేయాలని కోరుకునేవారు.

2). మధ్యములు :- తాము సుఖపడాలి, ఇతరులూ సుఖపడాలని కోరుకుంటారు.

3). అధములు (నీచులు) :- తాము సుఖపడాలి, ఇతరులు నష్టపోవాలని కోరుకుంటారు.

4). అధమాధములు (నీచాతి నీచులు):- తాము నష్టపోయినా సరే, ఇతరులు మాత్రం నష్టపోయే తీరాలి అని కోరుకుంటారు.

**2). ఈతి బాధలు అంటే ఏమిటి ? అవి ఎన్ని ?**

జ. ఈ లోకంలో మనము అనుభవించే బాధలను ఈతి బాధలు అంటారు. అవి ఆరు (6).

1). అతివృష్టి :- అవసరానికి మించిన వర్షము కురవడం.

2). అనావృష్టి :- అవసరానికి తగిన వర్షాలు లేకపోవడం.

3). ఎలుకలు :- ఆహారధాన్యాలను నష్టపరిచే రకరకాల కారణాలన్నీ ( ఈ కాలంలో అయితే నకిలీ విత్తనాలు వగైరాలు )

4). మిడతలు :- క్రిమి కీటకాదులు - అంతుచిక్కని అనేక వ్యాధులకు ఇవే కదా కారణాలు.



5). చిలుకలు :- ఆకాశంలో కలిగే కాలుష్యాలు.
( వాయు కాలుష్యం ఎంత పెద్ద బాధో మనకు బాగా తెలుసు )

6). క్రూరులైన రాజులు :- (అసమర్థ ప్రభుత్వం)

3). నెలకు మూడు వర్షాలు కావాలని ఆండాళు చెప్పడంలోని అంతరార్థమేమి ?

జ. అష్టాక్షరీ మహామంత్రంలోని మూడు పదములు మూడు వర్షములకు ప్రతీక. అదే "ఆకారత్రయ జ్ఞానం" అనబడును.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1వ వర్షం | - | ఓంకారం | - | అనన్య శేషత్వము | - | నేను పరమాత్మకే చెందినవాడననే జ్ఞానం. |
| 2వ వర్షం | - | నమః | - | అనన్య శరణత్వము | - | అనగా పరమాత్మయే ఉపాయము అనుజ్ఞానం. |
| 3వ వర్షం | - | నారాయణాయ | - | అనన్య భోగ్యత్వము | - | అనగా పరమాత్మానుభవము తప్ప ఇతరమైనది ఏదీ రుచించకుండుట. |



4) ఆత్మసస్యమునకు (పరిపక్వత చెందుటకు) ఆటంకమును కల్గించే ఈతిబాధలు ఎన్ని ? అవి ఏవి ?

జ. పరిపూర్ణమైన జ్ఞానం పొందటానికి అడ్డుపడే కారణాలు ఆరు. అవి ఏమనగా -

1. నేనే స్వతంత్రుడనని భావించుట.
2. నేను ఇతరులకు చెందిన వాడినేగాని భగవంతునకు కాదు అను భావన.
3. దేహమే ఆత్మ అను భావన.
4. నన్ను నేనే రక్షించుకొనగలను అను భావన.
5. శరీరబంధువులే బంధువులను భావన.
6. శబ్దాది విషయ భోగములను అనుభవించాలనే భావన.



# మూడవ పాశురము

## నాల్గవ పాశురం :

"ఆళిమళైక్కణ్ణా . . . . ."



ఆళి మళైక్కణ్ణా ఒన్ఱు నీ కైకరవేల్,
ఆళియుళ్ పుక్కు ముగన్దు కొడార్తేఱి,
ఊళిముతల్వన్ ఉరువమ్పోల్ మెయ్ కరుత్తు
పాళియన్దోలుడై ప్పఱ్పనాపన్ కైయిల్,
ఆళిపోల్ మిన్ని వలమ్బురిపోల్ నిన్రదిర్న్దు
తాళాదే శార్ఙ్గముదైత్త శరమళై పోల్
వాళవులకినిల్ పెయ్ తిడాయ్, నాంగళుమ్
మార్గళి నీరాడ మకిళ్న్దేలో రెమ్బావాయ్

ఈ పాశురంలో ఆండాళ్ పర్జన్య(వరుణ) దేవుని (ప్రార్థిస్తుంది) శాసిస్తుంది.

గంభీర స్వభావం కలిగిన వర్ష నిర్వాహకుడా నీవు నీ చేయి ముడువకుము అనే దివ్య సందేశాన్ని ఇస్తుంది. అనగా విస్తారముగా వర్షములు కురవవలెనని, తద్వారా లోకమంతా సుభిక్షంగా ఉండవలెనని ఆండాళ్ కోరిక. ఈ సందేశం ద్వారా ఆండాళ్ ఒక దివ్య జ్ఞానాన్ని అందిస్తుంది. దానం చేసే భాగ్యం, బుద్ధి చాలా అరుదుగా ఉంటుంది. ఆ గుణాలను కలిగి ఉన్నాము అంటే అది గొప్ప భాగ్యమే మరి. అందునా మనం చేసే దానం ఇతరుల ప్రాణ రక్షణకు ఉపయోగపడుతుందంటే అంతకంటే భాగ్యం ఏముంటుంది. అట్టి భాగ్యాన్ని పొందినటువంటివాడు పర్జన్యుడు (వరుణ దేవుడు). వరుణుడు వర్షిస్తేనే మనందరికి జీవనాధారం లభిస్తుంది. వరుణుడు కరుణించక పోతే లోకమంతా ఎడారే. కనుక పర్జన్యుడిని లోక కళ్యాణం కొరకు ధారాళంగా కరువు కాటకములు, అతివృష్టి లేకుండా ఉండేటట్లుగా కరుణించమని ఆండాళ్ కోరుతుంది.

మరి అంతటి వర్షాన్ని ఇవ్వాలంటే వరుణుడు ఎలా సంపాదించుకోవాలో చెప్తుంది ఆండాళ్. ఓ వరుణదేవా ! బాగా లోతైన సముద్రం మధ్య భాగంలో నీవు మునిగి బాగా నీరు త్రాగి ఆ పిదప గర్జించి ఆకాశమును అధిరోహించుము. హే ! పర్జన్య ! ఇతరులకు ఇచ్చుటకై నీవు ఎప్పుడైతే సంపాదిస్తావో నీవు సాక్షాత్తు నారాయణ స్వరూపుడవు అవుతావు. కడుపు నిండా నీరు నింపుకున్న మేఘాలు ముదురు నీలపు రంగుని సంతరించుకుంటాయి కదా ! అది ఎవరి రంగూ ? సాక్షాత్తు నారాయణుని రంగే కదా !


ఆండాళ్ వరుణుడిని ఈ పాశురంలో సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో సమానంగా కీర్తిస్తుంది. హే వరుణ ! కోట్లాది పదార్థములకు నిర్వాహకుడైన నారాయణుని శరీరం వలె నీవును నల్లగా భాసిస్తూ ఉన్నావు. విశాలమైన, సుందరములైన భుజ సౌందర్యం కల పద్మనాభుని చేతిలోని సుదర్శన చక్రంవలె ప్రకాశించు, అనగా మెరుపులు మెరవమని ఆండాళ్ భావన. ఆ మెరుపులతో సుదర్శన చక్రపు ఎరుపులతో సమానంగా పోల్చుతుంది ఆండాళ్. అలాగే స్వామి యొక్క పాంచజన్య శంఖం వలె ఉరుములు ఉరువుము. అట్లే శ్రీమహావిష్ణువు యొక్క (రాముని యొక్క) విల్లు అయిన శార్ఙ్గము నుండి వెలువడిన బాణాల వర్షం వలె ధారలు ధారాలుగా వర్షించుము. హే వరుణ ! నీ యొక్క వర్షము చేత లోకంలోని వారందరూ సుఖించునట్లు, సంతోషించునట్లును చేయుము. మేముకూడా నీ కృపచేత సంతోషముగా మార్గశీర్ష (ధనుర్మాసం) స్నానమును చేసెదము. ఈ పాశుర అర్థంలో మనం ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాలి. ఇతరులకు సహాయపడే స్వభావం కలిగి ఉంటే మనం సాక్షాత్తు భగవత్ స్వరూపులమన్నమాట. ఈ సందేశాన్ని ఆండాళ్ తల్లి ఈ పాశురంలో చాలా దివ్యంగా అందించింది.

**ఫల శ్రుతి** :- కరువు, కాటకాల సమయాలలో శ్రద్ధగా ఈ పాశురాన్ని పారాయణం చేస్తే చక్కని వర్షాలు పొంది, పాడి పంటల సమృద్ధి పొందుతాం.

## నాల్గవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). మేఘానికి, ఆచార్యులకు గల పోలికలు ఏవి ?**

జ.






| మేఘం | ఆచార్యులు |
|---|---|
| మేఘం సముద్రం మధ్యలో మునిగి బాగా నీరు నింపుకొని, ఆకాశమున నల్లగా వ్యాపించి, గర్జించి, మెరసి, మంచి వర్షమును మనకిచ్చి సుభిక్షాన్ని కల్గిస్తుంది. | ఆచార్యులు వేదమనే సముద్రంలో మునిగి వేద వేదాంత జ్ఞానాన్ని నింపుకొని, దివ్య తేజస్సుతో లోకులందరికీ చక్కని ఆత్మజ్ఞానాన్ని కలిగించి మోక్షాన్ని ఇప్పిస్తారు. |




**2). మేఘుడు ఏవిధంగా వర్షించాలని ఆండాళ్ ఈ పాశురంలో చెప్తుంది ?**

జ. పరమాత్మ యొక్క ధనస్సు (శార్ఙ్గము - కోదండం) నుండి బాణాలు వెలువడునంత వేగంగా వర్షించాలని మేఘుడిని కోరుతుంది ఆండాళ్.

(ఖర దూషణాదులు ఒక్క సారిగా 14,000 మంది రాక్షసులతో వచ్చి పడితే రాముడొక్కడే తన బాణ వర్షంతో అందరినీ మట్టికరిపించిన సంగతి మనందరకు తెలిసిందే. ఆ బాణాల వేగం మనం ఊహించలేము. అంత వేగంగా, ఎడతెరిపి లేకుండా వర్షం కావాలి అని అర్థము).



# నాలుగవ పాశురము



# నాలుగవ పాశురము



## ఐదవ పాశురం :

“మాయనై మన్ను . . .”

మాయనై మన్ను వడమదురై మైన్దనై
తూయ పెరునీర్ యమునై త్తురైవన్నై,
ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కై
తాయై క్కుడల్ విళక్కమ్ శెయ్ద దామోదరనై,
తూయోమాయ్ వన్దునామ్ తూమలర్ తూవిత్తొళుదు,
వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క
పోయ పిళైయుమ్ పుగుదరువా నిన్ఱనవుమ్
తీయినిల్ తూశాగుమ్ శెప్పేలో రెమ్బావాయ్

ఈ పాశురంలో ఆండాళ్ బాలగోపాలుడి దివ్య చేష్టితములను స్మరిస్తూ, భగవానుని మనమెలా ప్రేమించాలో, ఆరాధించాలో తెలియజేస్తుంది.

ఆశ్చర్యకరమైన చేష్టితములు కలవాడును, నిత్యం భగవత్ సంబంధం కల ఉత్తర మధురకు నాయకుడైన వాడును శుద్ధికలిగిన యమునా నది రేవునే తన స్థానంగా కలిగి గోపికామణులతో రాసక్రీడలాడు వాడును, గోప వంశమునంతటికిని మంగళ దీపం వలె ప్రకాశించునటువంటి వాడును, తల్లి అయిన యశోద గర్భమును ప్రకాశింపచేయునట్లుగా చిన్న త్రాడుచేత కట్టబడినటువంటి దామోదరుడైన కృష్ణ భగవానుడే మనందరికి స్వామి. మనమంతా పవిత్రులమై వచ్చి శుద్ధి అయిన పుష్పములతో (మనసనే పుష్పములతో) అర్చన చేసి అంజలి ఘటించి (వినయభావనతో నమస్కరించి), వాక్కుతో కీర్తించి, మనసారా ప్రేమతో ధ్యానించినచో మన పూర్వపు పాపములన్నియూ, రాబోయే కాలములో పాపములన్నియూ అగ్ని రాశిలో పడిన చిన్న దూది కణికవలె భస్మమైపోవును. కనుక ఓ స్నేహితులారా ! భగవానుని నామములను అందరం కలిసి పాడుదాం !

మొదటి పాశురం నుండి ఈ ఐదవ పాశురం వరకు “శుద్ధి వ్రతముగా” మన ఆచార్యులు శ్రీ మరింగంటి శ్రీ రంగాచార్యులు గారు అద్భుత వ్యాఖ్యానాన్ని అనుగ్రహించారు.


# ఐదవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

1). మాయ అనే శబ్దానికి భగవద్రామానుజులవారు చెప్పిన అర్థమేమి ?

జ. మాయ అనగా అద్భుతమైన, ఆశ్చర్యకరమైన అని అర్థము. ( మాయమయి పోవడం కాదు.)

2). ఈ పాశురములో ఆండాళ్ ఏ విషయాన్ని ఆశ్చర్యకరమైన విషయంగా చెప్తుంది ?

జ. ఈ అనంతమైన సృష్టిలోని జీవరాశులన్నింటికి లోపల, బయట - అణువణువునా వ్యాపించియున్న పరమాత్మ. ఆది అంతములు లేనివాడు. అట్టి పరమాత్మ ద్వాపరయుగంలో దేవకీదేవి గర్భములో - 12 మాసములు ఉండి, పిదప వ్రేపల్లెలో పెరుగుతూ జారుడై, చోరుడైన విధానం, ఆశ్చర్యకరమైన విషయమే కదా ! అంటూ ఆండాళ్ పాడింది.



3). యమునాజలం ఎటువంటిది ?

యమునాజలం నల్లనిది, పవిత్రమైనది, ఎందుకనగా శ్రీకృష్ణుడు ఎంతో ఇష్టంతో ఆడి, పాడి జలకాలాడిన నది. ఎన్నోసార్లు కృష్ణుడు పుక్కిట పట్టిన ఈ నదీజలం ఎంత పుణ్యప్రదమో కదా !

4). దామోదరుడు అనగా నేమి ?

దామము (త్రాడు) ఉదరము నందు కలవాడు అని అర్థం. యశోద కృష్ణుని దండించడానికై ఒక త్రాడు నడుముకు కట్టి రోటికి కట్టివేసింది.



అండపిండ బ్రహ్మాండలను తన బొజ్జలో కలిగి ఉన్న స్వామిని త్రాడుతో రోటికి కట్టివేయ గల్గింది ఆ తల్లి యశోద. అంటే పరమాత్మ ప్రేమకు ఎంతగా లొంగిపోతాడో కదా ! అద్భుతమైన ఆ సంఘటన వల్ల దామోదరుడనే పేరు వచ్చింది స్వామికి.


5). పరమాత్మ వద్దకు వచ్చేటప్పుడు ఎలా రావాలి ?


పరిశుద్ధులమై రావాలి అని ఆండాళ్ చెప్తుంది. అనగా మనస్సుతోనూ, మాటలతోనూ, చేతలతోనూ శుద్ధిగా ఉండాలని అర్థం. అంటే -


1). చేతులతో పుష్పములను తేవాలి.

2). నోటితో స్వామి నామం పాడాలి.

3). మనసులో భగవానుని ధ్యానం చేయాలి - వీనినే త్రికరణ శుద్ధి అంటారు.







# ఐదవ పాశురము



# ఆరవ పాశురం :

"పుళ్లుం శిలుమ్బినగాణ్ . . ."

పుళ్ళుమ్ శిలుమ్బినగాణ్ పుళ్ళరైయిన్ కోయిలిల్
వెళ్ళైవిళిశఙ్గిన్ పేరరవమ్ కేట్టిలైయో ?
పిళ్ళాయ్ ఎళుందిరాయ్ పేయ్ ములైనంజుండు
కళ్ళచ్చగడమ్ కలక్కళియ క్కాలోచ్చి,
వెళ్ళత్తరవిల్ తుయిలమర్న్ద విత్తినై,
ఉళ్ళత్తుక్కొండు మునివర్గళుమ్ యోగిగళుమ్,
మెళ్ళవెళున్ద అరియెన్ఱ పేరరవమ్
ఉళ్ళమ్పుకున్ద కుళిర్న్దేలో రెమ్బావాయ్.

ఆండాళ్ తన స్నేహితులందరిని కలుపుకొని చేయ సంకల్పించిన దివ్య వ్రతమే తిరుప్పావై వ్రతం. అంటే ఈ వ్రతంలోని ముఖ్యమైన భాగం ఎక్కువ మందిని కలుపుకొని భగవత్ కార్యక్రమాలలో పాల్గొనడం అని మనకు అర్థం అవుతూఉంది. ఆండాళ్ వ్రతాన్ని ప్రారంభిస్తూ స్నేహితులందరిని కలుపుకోగా కొంతమంది గోపబాలికలు వచ్చినట్లుగా కనిపించలేదు కనుక వారిని కూడా కలుపుకొని వ్రతాన్ని ప్రారంభించాలి అనే భావనతో ఒక్కొక్క గోపిక ఇండ్లకు వెళ్లి వారిని నిద్ర మేల్కొలిపి తమతో కలుపుకొంటూ ముందుకు సాగుతుంది ఆండాళ్ గోష్ఠి. ఈ ఆరవ పాశురం నుండి 15వ పాశురం వరకు మొత్తం పది మంది గోపికలను నిద్ర మేల్కొలుపుతుంది.

ఈ పది మంది గోపికలు శ్రీవైష్ణవ సంప్రదాయంలోని పరమ భక్తగ్రేసరులైన పది మంది ఆళ్వారులకు ప్రతీకగా చెప్తారు. ఇక ఈ పాశురంలో నిదుర మేల్కొలపబడే గోపిక భగవదనుభవజ్ఞానం కొత్తగా పొందిన పిల్ల కనుక తెలియక ఆ సంతోషమును తాను ఒక్కతే తన భవనములో పరుండి అనుభవించుచున్నదే గాని పది మందితో పంచుకొనుటలో కల ఆనందం తెలియని పిల్ల.

ఆండాళ్ గోష్ఠి ఇలా సంబోధిస్తుంది - " ఓ పిల్లా ! ఆహారమును సంపాదించుటకై తెల్లవారుజామునే పక్షులన్ని లేచి కూయు చున్నవి కదా ! ఆ పక్షులకు నాయకుడు గరత్మంతుడు. ఆ గరుత్మంతునికి స్వామి అయిన శ్రీమహావిష్ణువు ఆలయములలో తెల్లని శంఖము యొక్క పెద్ద ధ్వని వినుటలేదా ! హే పిల్లా మేల్కొనుము".

కృత్రిమమైన ప్రేమను నటిస్తూ వచ్చిన పోతన యొక్క స్తనములందుండు విషమును ఆరగించిన వాడు, అసుర ఆవేశం కలిగి బాలగోపాలుని చంపదలచిన కృత్రిమమైన శకటాసురుని కీళ్ళు ఊడునట్లు కాలుచాచి వానిని తన్నిన వాడును అయిన మన స్వామి మరెవరో కాదు. పాల సముద్రంలో శేషశయ్యపై యోగ నిద్రలోకల జగత్కారణ భూతుడెవ్వరో వాడే. అట్టి స్వామిని ఋషులు తమ మనములయందు, యోగులు తమ తమ ధ్యానముల యందు స్థిరపరచుకుంటూ మెల్లగా నిదురలేస్తూ హరి హరి అని కీర్తన చేయుచూ పెద్ద ధ్వని వస్తున్నదే ! అది మమ్ము మేలుకొలిపింది. నీకెందుకు మెలుకువ కావడం లేదు అని ప్రశ్నిస్తున్నారు ఆండాళ్ గోష్ఠి. ఈ పాశుర సందేశం ద్వారా మనమంతా నిద్రలేస్తూ లేస్తూ మొట్టమొదట హరినామ స్మరణను చేయాలని తెలుస్తుంది.

ఈ పాశురంలో నిద్ర మేల్కొలుపబడు గోపిక పెరియాళ్వార్లకు ప్రతీక.

## ఆరవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

1). **6 నుండి 10 పాశురం వరకు ఉండే భాగాన్ని ఏమని పిలుస్తారు ? ఎందుచేత ?**

"బుద్ధివ్రతము" అని అంటారు. ఎప్పుడైతే శుద్ధి కలిగి ఉంటామో అప్పుడే బుద్ధి కలిగి ఉంటాము. అందునా ఈ 10 పాశురాలు శ్రవణము, మననము, ధ్యానము అను లక్షణాలను ప్రధానంగా బోధిస్తున్నాయి. కనుక ఇవి చక్కని బుద్ధిని కల్గిస్తాయని అనడంలో ఎట్టి సంశయము లేదు.

2). **తిరుప్పావైలో 6 నుండి 15వ పాశురములలో గల ప్రత్యేకత ఏమిటి ?**

తిరుప్పావైలో 6వ పాశురం నుండి 15వ పాశురం వరకు నిద్రపోతున్న 10 మంది గోపికలను మేల్కొల్పుతూ వారిని వ్రతం కొరకు తమతో కలుపుకోవడం కనిపిస్తుంది. దీనిద్వారా భగవత్‌రుచి కలిగిన వారు ఎక్కడెక్కడ ఎలా ఉన్నా అందరినీ ప్రేమతో కలుపుకుంటూ మనం భగవత్ సేవ చేసుకోవాలి అని అర్థం అవుతుంది.

3). **ఈ పాశురంలో మేల్కొలుపబడు గోపిక పెరియాళ్వార్లకు ప్రతీకగా చెప్తారు. అది ఎట్లు సమన్వయం ?**


| పెరియాళ్వార్లు (విష్ణుచిత్తులు) | 6వ పాశురంలోని గోపిక |
|---|---|
| అ) అందరు ఆళ్వార్ల కంటే ముందుగా పెరియాళ్వార్లనే స్మరిస్తున్నారు. ఎందుకంటే ఆండాళ్ ఆచార్యులు పెరియాళ్వార్లు కనుక | అ) అందరు గోపికల కంటే ముందుగా ఈ గోపికనే మేల్కొల్పుతున్నారు. |
| ఆ) వీరు గరుడ పక్షి అంశ. భగవానుని | ఆ) పుళ్లుం శిలుమ్బినగాణ్ . . అంటూ |

| | |
|---|---|
| మోసే వీరికి ఒకసారి అమ్మవారిని మోయాల-నిపించి ఆండాళ్‌కు తండ్రిగా అవతరించిరి. | గుర్తుగా చెప్తూ మేల్కొలుపుతున్నారు. |
| ఇ) పక్షులకు రాజు గరుడుడు. | ఇ) పుళ్‌అరయన్ (పక్షిరాజు) అని పాశురం-లో కలదు. |
| ఈ) వీరు చెప్పిన తిరుప్పల్లాండుతోనే ద్రావిడవేదం ప్రారంభించాలి. | ఈ) వెళ్లైవిళిశజ్జిన్ (తెల్లని శంఖధ్వని) అంటే ఓంకారము - అని అర్థం. ఓంకార-ముతోనే సంస్కృత వేదం ప్రారంభించాలి. |
| ఉ) అందరు ఆళ్వార్లు భగవానుని రమ్మని అంటూంటే, వీరు భగవానుని వెళ్లిపొమ్మని గట్టిగా అరిచిరి. (పల్లాండు పాడిరి). | ఉ) పేరరవం (గొప్పధ్వని) అని పాశురంలో కలదు. |
| ఊ) వీరు ఆండాళ్‌ను ఎన్నోసార్లు “పిళ్లాయ్” అని ప్రేమతో పిలిచిరి. | ఊ) లోపల పరున్న గోపికను “పిళ్లాయ్” అని సంబోధిస్తున్నారు. |
| ఎ) వీరు తమ ప్రబంధములో పూతన సంహార ఘట్టాన్ని, శకటాసుర భంజనాన్ని గురించి పాడారు. | ఎ) పాశురంలో ‘పేయ్‌ములై నంజుండు, కళ్లచ్చగడం కలక్కళియక్కాలొచ్చి అంటూ ఈ లీలలు ప్రస్తావన కలదు. |
| ఏ) దోషరహితమైన అహంకార మమకారాలు లేని పాలవంటి తమ మనస్సనే స్వచ్ఛమైన, తెల్లని పాన్పుపై స్వామి పరుండి ఉన్నాడని పాడారు - విష్ణుచిత్తుల వారు. | ఏ) తమ హృదయంలో భగవానుని నిల్పు-కున్న మునులు, యోగులు, స్మరింపబడు-తున్నారు. ఈ పాశురంలో (ఉళ్లత్తు . . . గళుమ్.) |
| ఐ) వీరు నిత్యం హరినామం పలుకుతుంటారు. | ఐ) ప్రొద్దుట లేస్తూనే హరినామంతో లేవాలని ఈ పాశురం చెప్తుంది. |
| ఒ) అందమైన హృదయం కలవారు పెరియాళ్వార్ | ఒ) ఉళ్లం - అంటూ పాశురంలో చల్లని హృదయం కల్గిన గోపికను స్మరిస్తున్నారు. |


**4) బాలిక అయిన ఈ గోపికను ఏమని గుర్తులు చెప్పి నిద్రలేపుతున్నారు ?**

జ.
1. పక్షులు శబ్దం చేస్తున్నాయి, తెల్లవారింది - పుళ్లుం శిలుమ్బినకాణ్
2. ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద ఓంకార శబ్దం - పుళ్లరైయన్ కోయిలిల్
3. ఆలయంలోని శంఖధ్వని - వెళ్లై విళిశంగిన్ పేరరవం.
4. పూతన సంహారం, శకటాసురవధ చేసిన స్వామిని, ఆదిశేషునిపై పవళించిన స్వామిని “హరి, హరి” అని ధ్యానిస్తూ మునులు, యోగులు చేసే - ఈ శబ్దాలేవీ నీకు విన్పించడం లేదా ? అని అంటూ మేల్కొల్పుతుంది ఆండాళ్.










# ఆరవ పాశురము



# ఏడవ పాశురం

"కీశుకీశ్శెన్గుమ్ . . ."

కీశుకీశ్శెన్గుమ్ ఆనై చ్చాత్తన్, కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో పేయ్ప్పెణ్ణే!
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్పక్కైపేర్త్తు,
వాశనఱుంగుళల్ ఆయ్చ్చియర్, మత్తినాల్
ఓశైప్పడుత్త త్తయిరరవమ్ కేట్టిలైయో!
నాయగప్పెణ్ పిళ్ళాయ్! నారాయణన్ మూర్త్తి,
కేశవనైప్పాడవుమ్ నీకేట్టే కిడత్తియో,
తేశముడైయాయ్! తిఱవేలో రెమ్బావాయ్

ఈ పాశురంలో ఆండాళ్ గోష్ఠి రెండవ గోపికను నిద్ర లేపుతున్నారు.

ఓ పిచ్చిదానా ! కీచుకీచుమని భరద్వాజ పక్షులు చేసేటటువంటి ధ్వని నీవు వినలేదా ! (ఈ భరద్వాజ పక్షులు అన్యోన్యతకు పెట్టింది పేరు. తెల్లవారుజామునే నిద్రలేచిన వద్దనుండి ఆ జంటపక్షులు అనురాగంతో అలుపులేక ఏవేవో ఊసులాడుకొనుచూ ఉంటాయి. దానికి కారణమేమంటే మరికొద్దిసేపట్లో అవి ఆహార సేకరణకై చెరోవైపు వెళ్ళిపోతాయి. తిరిగి సూర్యాస్తమయం తర్వాత సొంతగూటికి చేరుకుంటాయి. మరి ఈ మధ్యసమయంలో ఒకరిని విడిచి మరొకరు ఉండవలసి వస్తుంది. కనుక ఆ విరహమును తలచుకొని ఈ జంట పక్షులు కీచుకీచుమనుకుంటూ ముచ్చటలాడుకుంటాయి. ఈ ఊసులన్నింటిని సాయంత్రం వరకు పదేపదే గుర్తుచేసుకుంటూ తమ నేస్తం తమచెంతే ఉన్నట్లుగా భావిస్తూంటాయి. చూసారా ! పక్షులైన వాటికే ఇంతటి అన్యోన్య దాంపత్యం ఉంటే మరి విచక్షణాజ్ఞానం కలిగిన మనుషులు ఎంతమేర స్నేహంగా ఉండాలో తెలుసుకోవాలి.

కనుక హే ! నిద్రించే గోపికా ! భరద్వాజ పక్షుల కిలకిల రాగాల ధ్వనిని నీవు వినలేదా ? ఆ ప్రేయసీ ప్రియుల ఊసులు నీకు శ్రీకృష్ణ స్మరణ చేయించడం లేదా ?



అంతేకాదు ఓ గోపికా ! తమతమ కేశములందు (కొప్పుయందు) పూలచేత అలంకరింపబడిన గోపికలు కవ్వముతో పెరుగు చిలుకునప్పుడు వారి చేతుల కంకణ ధ్వనులు, మెడలోని ఆభరణ ధ్వనులతో కలసి (తట్టబొట్టు, తాళిబొట్టు అనే మంగళసూత్రములు) సుగంధము వెదజల్లే పుష్పములు - వీటన్నింటితో కలసిన ధ్వని విజృంభించి ఆకాశమును అంటుచున్నవి. తెలతెలవారుతూనే గోపికా స్త్రీలందరు, మజ్జిగ చిలకటం, వెన్న తీయటం, పాలు పితకటం నిత్యకృత్యంగా ఉండేది. ఇంత సందడి ధ్వనికూడా నీకు వినిపించడం లేదా అని లోపల పరున్న గోపికను ప్రశ్నిస్తున్నారు ఆండాళ్ గోష్ఠి.

ఓ నాయకులారా ! నీవే ఈ గోకులమునకు, గోపికామణులందరికి నాయకురాలైనటువంటి దానవు కనుక స్వామి చెంతకు చేరేటప్పుడు నాయకుని మార్గ నిర్దేశకంలో చేరితేనే సరియైన ఫలితమును అందుకోగలం.

సకల పదార్థములలో భగవానుడు అపారమైన వాత్సల్యంతో వ్యాపించి ఉండి కూడా కేవలం మనకు దర్శనమిచ్చుటకై ఒక మూర్తివలె (విగ్రహ రూపంగా) కృష్ణుని లాగా అవతరించి అనేక విరోధులను పుట్టిన క్షణం నుండి నశింపచేయుచున్న ప్రభువైన కేశవుని మేమంతా కీర్తించు చుండగా వినికూడా ఇంకా పరుండి ఉన్నవా. ఓ తేజస్వినీ ! నీ తేజస్సు మాకు కనబడుచున్నది. దానిని అడ్డగింపక మేము దర్శించి అనుభవించునట్లు తలుపు తెరువుము.



ఈ పాశురంలో నిద్దుర మేల్కొలపబడు గోపిక కులశేఖర ఆళ్వారులకు ప్రతీక.

## ఏడవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). కీచుకీచుమని అరిచే ఈ పక్షులు ఏమి పక్షులు ? ఇవి ఎక్కడ ఉంటాయి ? అవి ఎందుకలా అరుస్తున్నాయి ?**

జ. కీచుకీచుమని అరిచే పక్షులు భరద్వాజ పక్షులు ఇవి ఎక్కువగా కేరళ రాష్ట్రంలో ఉంటాయి. ఈ పక్షులకొక ప్రత్యేక లక్షణం ఉంది. ప్రొద్దుటే లేచిన మగపక్షి, ఆడపక్షి - ఆహారానికై రోజంతా

బయట తిరుగుతుంటాయి. రోజంతా తాము విడిగా ఉంటామనే విరహంతో ప్రొద్దుట లేచిన దగ్గరనుండి రెండూ ఎంతో ప్రేమగా విడువక కబుర్లాడుకుంటూ ఉంటాయి.




వాటికున్నంత ప్రేమ, అనుబంధాలు ఈవేళ మన మనుష్యుల్లోనే కరువైపోయాయి. వాటిని చూసి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది కదా !

2). ఆండాళ్ తానొక బ్రాహ్మణ కన్యకను అనే విషయాన్ని మరిచి తానొక గోపికనని, వ్రేపల్లెలోనున్నానని భావిస్తుంది. అది ఈ పాశురంలో ఎక్కడ కన్పిస్తుంది ?

1. <u>కాశు పిరప్పుం కలగలప్ప క్కై పేర్తు</u> - తాళిబొట్లు, తట్టబొట్టుల యొక్క శబ్దము, గాజుల గలగల శబ్దము.
2. <u>వాశనరుంకుజల్ ఆయ్చ్చియర్</u> - గోపెమ్మల కొప్పులోని పూవుల గుభాళింపు,
3. <u>మత్తినాల్ ఓశై పడుత్త తయిరరవం</u> - కుండలలో పెరుగు చిలుకుతున్న ధ్వని.

ఈ పై శబ్దాలన్నీ వినలేదా ? అని ప్రశ్నిస్తుంది. ఆండాళ్. ఈ శబ్దాలన్నీ ఉండేది వ్రేపల్లెలోనే కాని శ్రీవిల్లి పుత్తూరులో కాదు కదా ! అని సందేహం కలుగుతుంది. అంటే ఆండాళ్ తాను నిజంగానే వ్రేపల్లెలోని గోపిక అయినట్లుగా భావిస్తుందన్నమాట. మనం కూడా ఏ పని చేస్తున్నా పరిపూర్ణంగా మనసు పెట్టి చేయాలి అని ఆండాళ్ ఎంత చక్కగా చెప్తుందండీ !

3) "కేశవ" అనగా ఏమి అర్థము ?



నారాయణునికి గల అనంతమైన నామాలలో అద్భుతమైన నామం 'కేశవ' నామం. అంటే -

1. అందమైన వెంట్రుకలు గలవాడు కేశవుడు.
2. కేశి అనే గుఱ్ఱం రూపంలో నున్న రాక్షసుని సంహరించినవాడు కేశవుడు.
3. 'క:' అంటే బ్రహ్మ. 'ఈశుడు' అంటే పాలకుడు. బ్రహ్మాదులందరికీ పాలకుడు కావున కేశవుడు.



# ఏడవ పాశురము



## ఎనిమిదవ పాశురం :

"కీళ్‌వానమ్ . . . "

కీళ్‌వానమ్ వెళ్ళెన్ఱు ఎరుమై శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ళ పిళ్ళైకళుమ్
పోవాన్ పోకిన్ఱారై ప్పోగామల్ కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్ఱోమ్, కోదుకలముడైయ
పావాయ్! ఎళున్దిరాయ్ పాడిప్పఱై కొండు
మావాయ్ పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాదిదేవనై చ్చెన్ఱు నాం శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్‌న్దు అరుళేలో రెమ్బావాయ్

ఓ పడతీ ! తూర్పుదిక్కు తెల్లవారుచున్నది. చిన్న బీడులోనికి మేయుటకు విడువబడిన గేదెలు పోవుచున్నవి, మిగిలిన పిల్లలందరూ వ్రత స్థలమునకు పోవుటకై బయలుదేరి అట్లు పోవుటయే తమకు ప్రయోజనం అన్నట్లుగా పోవుచున్నారు.

ఇక్కడ మనమొక విషయాన్ని నేర్చుకోవలసి ఉంది. భగవత్ సన్నిధికి వెళ్ళేటప్పుడు గాని, యాత్ర చేసేటప్పుడు గాని మనం పాటించవలసిన ఒక చక్కని విధానాన్ని మనకు తెలియజేస్తుంది ఆండాళ్ తల్లి. యాత్ర చేయటమే ప్రయోజనముగా భావించాలి కాని ఆ దివ్య స్థలాన్ని చేరుకున్న తర్వాత చేసుకునే భగవత్ దర్శనము ప్రధానమైనది కాదు అనే భావన. కనుకనే మనం ఏ పుణ్య క్షేత్రానికి వెళ్తున్న యాత్ర చేసినంత సమయం ఆ భగవత్ ధ్యానం, ఆ భగవంతుని కథ స్మరించాలే కాని ఇతరమైన లౌకిక ప్రలాపనలు, కుటుంబ, వ్యవహారాలు, సరదా సినిమాలు వంటి వాటితో పొద్దుపుచ్చకూడదు. ఓ గోపికా ! శ్రీకృష్ణుని పొందుటకై వ్రతమును ఆచరించడానికి అందరూ కలిపి వెళ్ళేటటువంటి గోపికలనందరిని ఆపి నిన్ను పిలుచుటకు నీ ముంగిట వచ్చి నిలిచినాము.

నీవే అత్యంత కుతూహలం స్వామి పట్ల కలిగిన దానవు కదా ! స్వామిని ఎడబాసి ఉండలేనటువంటి దానవు కదా ! అట్టి నీవు కదలక మెదలక నీ యింటనే ఎట్లు ఉండకలుగుతున్నవమ్మా ! ఓ పడతీ ! లేచిరమ్ము శ్రీకృష్ణుని కళ్యాణ గుణములను కీర్తించి వ్రతమును ప్రారంభించి ఆ వ్రత సాధనమైన "పర" అను వాయిద్యమును పొందెదము. మనము సేవించబోయే స్వామి ఎవరనుకొనుచున్నావు ? "కేశి" అను రక్షసుని చీల్చి చంపిన వానిని "చాణుర ముష్టికులు" అను మల్లయోధులను మట్టుబెట్టిన వానిని, దేవతలకు ఆది దేవుడైనటువంటి వానిని గురించి. అంతటి

స్వామి వద్దకు మనవెళ్ళినచో గుర్తించునా ! పలకరించునా ! అని చింతించవద్దు. మనల్ని చూసిన వెంటనే "అయ్యో ! అయ్యో మీరే ఇంత చలిలో నా వద్దకు వచ్చితిరే " అని బాధపడి మన మంచి చెడ్డలను విచారించి మనలను కటాక్షించును.

ఈ పాశురంలో నిద్ర మేల్కొలపబడు గోపిక తిరుమొళిశై ఆళ్వార్ల (భక్తిసారులు) కు ప్రతీక.

## ఎనిమిదవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). "కీళ్‌వానమ్ . . . అని అంటూ తూర్పు తెల్లవారుతుంది అని చెప్తుంది ఆండాళ్. దీని అంతరార్థమేమి ?**

సాధారణంగా అజ్ఞానాన్ని చీకటితోను, జ్ఞానం కలగడాన్ని వెలుతురుతోను సూచిస్తారు. ఎప్పుడైనా సత్వగుణం మన మనసులో ఉదయించినపుడే చక్కని జ్ఞానం కలుగుతుంది.

**2). "శిరువీడు" అనగానేమి ?**



పశువులను ప్రాత:కాలాన్నే చిరుమేత కొరకు దగ్గరలో గల పచ్చిక బయళ్ళకు తీసుకవెళ్తారు. దానిని 'శిరువీడు' అంటారు. తర్వాత పాలు పితికి పూర్తిగా తెల్లవారిన తర్వాత దూరంగా ఉండే అడవులకు మేతకు తీసుకొని వెళ్లి మళ్లీ సాయంత్రానికి తీసుకు వస్తారు. దానిని పెరువీడు అంటారు.

**3). "ఉన్నై క్కూవువాన్ వన్దు నిన్ఱోం" అనగా నేమి ?**


అందరం వ్రతక్షేత్రానికి వెల్తూ వెల్తూ ఒక్కసారిగా సందేహం కలిగి వెనక్కి తిరిగి చూసేసరికి "నీవు మాతో లేవే" - అని అర్థం అయింది. అందుకే నిన్ను పిలుచుటకు వచ్చితిమి.

**4). ఈ పాశురంలో మేల్కొల్పబడే 3వ గోపికను ఆండాళ్ ఏమని సంబోధిస్తుంది ?**

'కోదు కలముడైయ పావాయ్' అనగా "కుతూహలము కలిగిన ఓ పిల్లా !" అని సంబోధిస్తుంది.



# ఎనిమిదవ పాశురము



# ఎనిమిదవ పాశురము



# తొమ్మిదవ పాశురం

"తూమణి మాడత్తు . . ."

తూమణిమాడత్తుశుత్తుమ్ విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్ కణ్ వళరుమ్
మామాన్మగళే! మణిక్కదవమ్ తాళ్ తిఅవాయ్,
మామీర్! అవళై యెళుప్పీరో, ఉన్మగళ్ దాన్,
ఊమైయో? అన్ఱి చ్చెవిడో, అనన్దలో?
ఏమ ప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో?
మామాయన్ మాదవన్ వైగున్దన్ ఎన్ఱెన్ఱు
నామమ్ పలవుమ్ నవిన్ఱేలో రెమ్బావాయ్.

ఈ పాశురంలో నిదుర మేల్కొలపబడు గోపిక గొప్ప సంబంధజ్ఞానం కలిగిన పిల్ల. సంబంధజ్ఞానం అనగా జీవుడికి, పరమాత్మకు కల సంబంధములు గుర్తించుట. జీవుడికి పరమాత్మకు ప్రసిద్ధమైన నవవిధ సంబంధాలు కలవు. ఈ సంబంధజ్ఞానమును మహనీయులైనటువంటి వారు గుర్తించకలుగుతారు. అజ్ఞానులైనటువంటి వారు గుర్తించక తామే స్వతంత్రులమనే భావనలో ఉంటారు. ఆ తొమ్మిది విధములైన భావములు ( సంబంధములు ) ఏమంటే !

1. పితా పుత్ర భావం :- భగవానుడు తండ్రి, మనమంతా బిడ్డలమని గుర్తించుట.
2. రక్ష్యారక్షక భావం :- అందరిని రక్షించువాడు భగవానుడు, రక్షింపబడువారు మనము.
3. శేష శేషి భావం :- శేషియైన పరమాత్మకే చెంది ఉండవలెను అను భావం శేష భావం.
4. భార్య భర్తృ భావం :- జనులందరిని, భరించునటువంటి భర్త పరమాత్మ. భరింపబడునటివంటి వారు మనమంతా భార్యా ప్రతీకలం.
5. జ్ఞాతు జ్ఞేయ భావం :- సర్వజ్ఞానములు కలిగిన వాడు పరమాత్మ. ఇట్టి జ్ఞానమునకు విషయమైనటువంటి మనంతా జ్ఞేయం.
6. స్వస్వామి భావం :- జీవులందరూ పరమాత్మ సొత్తు నేను వాని వస్తువును, అతడు స్వామి అని భావించుట.
7. ఆధారాధేయ భావం :- సకల జగత్తుకు ఆధారమై ఉన్నటువంటి వాడు భగవానుడు.

| | | |
|---|---|---|
| | | వానిపైన ఆధారపడి ఉంటున్నటువంటి ఆధేయము మనమంతా. |
| 8. శరీర ఆత్మభావం | :- | పరమాత్మ ఆత్మ. నేను వాని శరీరమును అనుభావనయే శరీర ఆత్మ భావన. |
| 9. భోక్తృ భోగ్య భావం | :- | లోకంలోని సకల వ్యాపారముల యొక్క ఫలమునకు భోక్త భగవానుడే నేను భోగ్య వస్తువుని అని భావించుటయే బోక్తృభోగ్య భావము. |

ఈ పాశురంలోని గోపిక పరిశుద్ధమైన నవవిధ మణులతో నిర్మించబడిన మేడలో సుఖశయ్యపై చుట్టూ దీపములు వెలుగుచుండగా అగరు ధూపము ఘుమఘుమలాడుచుండగా పవళించి ఉన్నది. ఇచట నవవిధ మణులనగా నవవిధ సంబంధములు అని అర్థం. కనుక ఈ వేళ నిద్ర మేల్కొలపబడు గోపిక గొప్ప భగవత్ జ్ఞానం కలిగినటువంటి గోపిక అని అర్థం అవుతుంది.

ఆండాళ్ గోష్ఠి లోపలి గోపికను, ఆమె సమీపంలో కూర్చొన్న గోపిక తల్లిని ఉద్దేశించి సంబోధిస్తూ ఓ అత్త కూతురా ! మణులతో తయారుచేయబడిన తలుపు గడియ తీయుము, ఓ అత్తా ! పక్కనే ఉన్న నీవైనను తీయరాదా ? ఏమి నీ కుమార్తె మూగదా, లేక చెవిటిదా ? లేక జాడ్యము కలదా ? లేక ఎవరైనా కదలినచో ఊరుకోమని కావలి ఉన్నారా ? లేక ఇంకెవరైనా గాఢమైన నిద్రపట్టునట్లుగా మంత్రించినారా ? మహామాయావీ ! మాధవ ! వైకుంఠవాస అని స్వామి నామములను కీర్తించినచో ఆ నామ శ్రవణం చేత ఆమెయే లేచును.

ఈ పాశురంలో నిద్ర మేల్కొలపబడు గోపిక తిరుమొళిశై ఆళ్వార్లు.

## తొమ్మిదవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

1). ఈ రోజు లేపబడు నాల్గవ గోపిక భవనము ఎటువంటిది ?

జ. నవ విధమణులతో నిర్మింపబడిన భవనము కలదీ గోపిక. అనగా

(అ) పరమాత్మకు, మనకు కల నవ విధ సంబంధ జ్ఞానములు.

(ఆ) నవ విధ భక్తిమార్గములు - అని అర్థము.

2). మిగిలిన గోపికలను, ఈ పాశురంలోని గోపికకు తేడా ఏమి ?

జ. ఈ గోపిక మిగిలిన గోపికలతో భగవత్ సంబంధం, దేహ సంబంధం రెండూ కలది. (మామాన్ మగళే !, మామీర్)

- మామూలుగా భక్తులు అంతా ఒక స్నేహంతోనూ, ప్రేమతోనూ ఉంటారు. ఇంకా ఆ భక్తులు దేహ బంధువులు కూడా అయితే ఆ బంధం మరింత సన్నిహితంగానూ, సంతోషంగానూ ఉంటుంది. అలాంటి గోపిక ఈ గోపిక.

**3). లోపలి గోపికను "మూగదానా ! చెవిటిదానా ! అలసి ఉన్నావే" అని అనడం ద్వారా మనకిచ్చే సందేశం ఏమిటి ?**


జ. భగవంతుడి కంటే వేరైన విషయాలు - అంటే చెడ్డ మాటలు మాట్లాడటంలో మూగవారు గానూ, చెడు వినుటలో చెవిటి వారుగానూ, చెడు పనులు చేయుటలో నిస్తేజంగాను మనముండాలని ఆండాళ్ పరోక్షంగా సందేశం ఇస్తుంది.


**4). 6 నుండి 15 పాశురాలలోని ఆళ్వార్లు ఏ ఏ ప్రాంతానికి చెందినవారు ? వారి జన్మ నక్షత్రములేవి ? వారు అనుగ్రహించిన ప్రబంధము లేవేవి ?**

| | ఆళ్వార్ల పేర్లు | కాలము | నక్షత్రము | స్థలము | ప్రబంధములు | అంశ |
|---|---|---|---|---|---|---|
| అ) | పొయ్గై | ద్వాపరయుగం 8,62,900 | శ్రవణం | | ముదల్‌తిరు వందాది | పాంచజన్యం |
| ఆ) | పూదత్తాళ్వారు | ద్వాపరయుగం 8,62,900 | ధనిష్ట | మహాబలిపురం | 1) తిరువందాది<br>2)అంబేదగళి | గదాంశం (కౌమోదకి) |
| ఇ) | పేయాళ్వారు | ద్వాపరయుగం 8,62,900 | శతాభిషం | మైలాపూరు | | ఖడ్గాంశం (నందకము) |
| ఈ) | తిరుమొళిశై ఆళ్వార్ | ద్వాపరయుగం 8,62,900 | ఆశ్లేష | మహీసారపురం | నాన్ముగన్ | సుదర్శన చక్రాంశం |
| ఉ) | నమ్మాళ్వారు | కలియుగం ప్రారంభమైన 43వ రోజు | విశాఖ | తిరుక్కురుగూర్ (తిరునగరి) | 1. తిరువిరుత్తం<br>2. తిరువాశిరియం<br>3. పెరియతిరువందాది<br>4. తిరువాయ్‌మొళి | విష్వక్సేన అంశ |
| ఊ) | పెరియాళ్వారు | కలియుగం | స్వాతి | శ్రీవిల్లిపుత్తూరు | తిరుప్పల్లాండు | గరుడాంశము |
| ఎ) | కులశేఖరాళ్వార్ | కలియుగం 28వ సంవత్సరం | పునర్వసు | కేరళరాష్ట్రం | 1. ముకుందమాల<br>2. పెరుమాళ్ తిరుమొళి | కౌస్తు భాంశము |
| ఏ) | తొండరడిప్పొడి ఆళ్వార్ | కలియుగం 289వ జ్యేష్ట సంవత్సరం | | మండంగుడి | 1. తిరుమాలై<br>2. తిరుప్పళ్లియెళుచ్చి | వనమాలాంశ |
| ఐ) | తిరుప్పాణి | కలియుగం 343వ సంవత్సరం | రోహిణి | ఉరైయూరు | అమలనాద పిరాన్ | శ్రీవత్సము అంశ |
| ఒ) | తిరుమంగై | కలియుగం 398వ సంవత్సరం | కృత్తిక | తిరుమంగై 1మఠం ప్రదేశానికి అధిపతి | | ధనురంశ |

**5). తుయిలణైమేల్ కణ్‌వళరుమ్ - లోని చమత్కారమేమి ?**

జ. అనగా నిద్రను బాగా పట్టించు మంచముపైన నిద్రిస్తున్న గోపిక - అని అర్థము. నిద్రపోవడం గోపిక తప్పు కాదు. ఆ దోషం మంచానిది అని అంటుంది ఆండాళ్. ఆ మాటలోని సున్నితాన్ని చూడండి . ! మరి మనమూ నేర్చుకోవాలి !





# తొమ్మిదవ పాశురము



## పదవ పాశురం :

"నోత్తుచ్చువర్కమ్ . . ."

నోత్తుచ్చువర్క్కమ్ పుగుగిన్ఱ అమ్మనాయ్ !
మాత్తముమ్ తారారో వాశల్ తిఱవాదార్,
నాత్త త్తుళాయ్ముడి నారాయణన్, నమ్మాల్
పోత్త ప్పఱై తరుమ్ పుణ్ణియనాల్, పణ్డొరునాళ్,
కూత్తత్తిన్ వాయ్వీళ్న్ద కుమ్బకరణనుమ్,
తోత్తమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో,
ఆత్త అనన్దలుడై యాయ్ ! అరుంగలమే !
తేత్తమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్.

లోపల గోపికను ఇట్లు సంబోధించుచున్నారు. నోము పూర్తి చేసుకున్న తర్వాత భగవానుని పొందిన ఆ పిదప సంతోషముగా ఉంటామో ఎట్లు సుఖానుభవము పొందిన తల్లీ ! అని సంబోధించుచున్నారు. ఈ పాశురంలో నిద్ర మేల్కొల్పబడు గోపిక హాయిగా మేమంతా (ఆండాళ్ గోష్ఠి) రాక ముందే నోమునోచి దాని ఫలముగా సుఖ అనుభవమును పొందిన తల్లి ! తలుపు తెరవకపోయిన కనీసం ఒక మాటనైనా పలుకవా తల్లి అని అంటున్నారు. ఈ మాటలు బట్టి ఆండాళ్ గోష్ఠికి లోపల నిద్రించే గోపికపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది. మనకెవరిపైననా ప్రేమానురాగాలు ఎక్కువగా ఉంటే వారి దర్శనము లేకున్న కనీసం వారి పలుకైనా (మాటలైనా) వినాలి అనిపిస్తూ ఉంటుంది. ఇక్కడ ఈ పాశురంలో ఈ వాక్యం ద్వారా అట్టి స్థితిలో కల ప్రేమ స్థితి ఊహించబడుతుంది. అమ్మా నీ కింతటి నిద్రను ఎవరిచ్చారు ? పరిమళంతో కూడిన తులసిమాలలను ధరించి కిరీటము కలిగిన మా స్వామి నారాయణుడు నీ నిద్రకు కారణమా ఏమి ?

మా స్వామి ఎంతటి పుణ్యమూర్తి అంటే ఏమీలేని మాలాంటి వాళ్ళము మంగళ గానము చేసినా "పర" వ్రత సాధనమును, పురుషోత్తమును ఇచ్చేటటువంటి పుణ్యమూర్తి.

ఏమమ్మా నీ నిద్రను చూస్తుంటే ఆ కుంభకర్ణుడే నీ చేత ఓడింపబడి తన సొత్తైన నిద్రను కూడా నీకే ఇచ్చినాడేమో అనునట్లు అనిపిస్తున్నది. అధికమైన నిద్రమత్తు వదలని మాతల్లి ! నీవే మా అందరికి అపురూపమయిన భూషణమువంటి దానివి నీవే అంత గాఢముగా నిద్రించిన ఎట్లు నిద్రనుండి తేరుకుని మైకం వదిలించుకొని వచ్చి తలుపు తెరువుము. నీ దర్శనము మాకు అనుగ్రహింపుము.

ఈ పాశురంలో నిద్ర మేల్కోలపబడు ఆళ్వార్లు నమ్మాళ్వార్లు.

# పదవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

1). రాముడి ప్రస్తావన ఏ ఏ పాశురములలో వస్తుంది ?

జ. 10, 12, 13, 24వ పాశురములలో.

2). లోపల గోపికతో పాటు శ్రీకృష్ణుడు కూడా ఉన్నాడని బయటి గోపికలకు ఏ విధంగా అర్థమయ్యింది ?



జ. లోపల నుండి తులసీదళాల పరిమళం వస్తుండటం చేత.
ఎక్కడెక్కడ తులసి ఉంటే అక్కడక్కడ సాక్షాత్తుగా నారాయణుడు ఉంటాడని ఆండాళ్ ఎంత ధృడంగా చెబుతుందో చూడండి. మనం అశ్రద్ధతో ఇళ్లల్లో తులసమ్మను పెట్టుకోకుంటే చేతులారా నారాయణుని దూరం చేసుకున్నట్లే కదూ !

3). మనకేమైనా కావాలంటే భగవంతుని ఎలా అర్థించాలని ఆండాళ్ ఈ పాశురంలో తెలియజేస్తుంది ?

జ. 'నమ్మాల్ పొత్త పఱై, తురుమ్ పుణ్ణియనాల్' అని అంటూ మంగళము పాడగానే పర అను వాయిద్యము నిచ్చే పుణ్య స్వరూపుడు శ్రీకృష్ణుడు అని కీర్తిస్తుంది ఆండాళ్.


మనం నిత్యజీవితంలో ఎలాంటి కష్టాలు, మానసిక ఆందోళనలు, సమస్యలు ఉన్నా వెంటనే భగవంతుడి వద్ద చక్కగా కర్పూరం వెలిగించి, అగ్ని సాక్షిగా మన కోరిక చెప్పుకొని, నిర్మలమైన మనస్సుతో స్వామికి మంగళం పాడితే అన్ని కష్టాలను తీరుస్తాడు ఆ పుణ్యాత్ముడు. అదే చెబుతుంది ఆండాళ్.

4). లోపల పరున్న ఈ 5వ గోపిక నిద్ర ఎటువంటిది ?

జ. నిద్రలో కుంభకర్ణుడు కూడా ఓడిపోతాడట ఈ గోపికతో.



"రావణుని తమ్ముడైన కుంభకర్ణుడు సం॥రంలో సగభాగం అంటే 6 నెలలు లేవకుండా నిద్రపోయేవాడు. మిగిలిన 6 నెలలు అదే పనిగా తినేవాడట". - ఇలాగని వరం పొందాడు మహానుభావుడు. పుర్రెకో బుద్ధి అని ఊరికే అన్నారా !



# పదవ పాశురము



# పదకొండవ పాశురం

"కత్తుక్కఱవై . . ."

కత్తుక్కఱవై క్కణంగళ్ పలకఱన్దు,
శెత్తార్ తిఱలళియ చ్చెన్రు శెరుచ్చెయ్యుమ్,
కుత్త మొన్రిల్లాద కోవలర్ దమ్ పాఱ్కొడియే!
పుత్తరవల్‌గుల్ పునమయిలే! పోదరాయ్,
శుత్తత్తు తోళిమా రెల్లారుమ్ వన్దు, నిన్
ముత్తమ్ పుకున్దు ముకిల్ వణ్ణన్ పేర్‌పాడ,
శిత్తాదే పేశాదే శెల్వ ప్పెణ్డాట్టి, నీ!
ఎత్తుక్కుఱంగుమ్ పొరుళేలో రెమ్బావాయ్

ఈ పాశురంలో నిద్ర మేల్కొ్నపబడు గోపిక గొప్ప లక్షణములు కలిగినటువంటిది. ఈ గొప్పతనం నాల్గు ప్రకారాలుగా ఉన్నదని చెప్పుచున్నారు అవి :

1. గొప్ప బాహు పరాక్రమం, పశుసంపద కలిగిన వారు
2. శత్రువులను తమ బలముతో గెలవ కలిగిన పరాక్రమము కలిగిన వారు.
3. ఎట్టి దోషము లేని గొప్ప వంశమునకు చెందినవారు.
4. గొప్ప సౌందర్యవతి అయిన గోపిక.

ఈ గోపిక అనేక లేగ దూడలు, దూడలు కలిగిన ఆవుల మందలు ఎన్నో కలవారు. అన్ని ఆవుల మందలకు పాలు పితకగలిగిన గొప్ప సామర్థ్యం కలిగిన గోపవంశం. అంతేకాక శత్రువుల యొక్క బలమునశించునట్లుగా వారిపైన దండెత్తి యుద్ధం చేయువారు. ఇచట శత్రువులు అనగా భగవానునికి విరోధముగా ప్రవర్తించువారే వీరి శత్రువులు కనుకనే ఎట్టి దోషములు లేని గొప్ప వంశము వీరి వంశముగా కీర్తింపబడుతూ ఉన్నది. ఓ బంగారు తీగవంటి దానా, పుట్టలోనికి ప్రవేశించుచున్న పాము పడగను పోలిన నితంబము (వెనుక భాగము) కల్గిన దానా! వన మయూరము వలే ఉన్నదానా! సంపన్నురాలవగు అమ్మా! రమ్మ! నీ కొఱకై బంధువులమందరము, చెలికత్తెలందరము వచ్చి నీ ముంగిట ప్రవేశించి నీలవర్ణుడు అయిన భగవానుని నామములను పాడుచుంటిమి. ఈ ప్రకారంగా మేమంతా కలిపి శ్రావ్యంగా కీర్తిస్తూ కేవలం నీ కొఱకే నీ యింటి ముంగిట వేచిచూస్తూ ఉన్నప్పటికి నీవు ఉలకక పలకక నిద్రించుచున్నావు. దీని అర్థమేమి ? అనగా బహుశా ఈ లోపల ఉన్న గోపిక శ్రీకృష్ణ సంభోగములో ఉండుట చేత తమతో కలవకుండా ఉన్నది అనే అర్థము భావిస్తూ వీరీ మాటలు అంటున్నట్లుగా తెలుస్తుంది.

ఈ పాశురంలో నిద్ర మేల్కొలపబడు ఆళ్వార్లు తిరుమంగై ఆళ్వార్లు.

## పదకొండవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

1). ఈ పాశురంలో మేల్కొల్పబడు 6వ గోపిక వంశము ఎట్టిది ?

జ. (అ) అసంఖ్యాకమైన గో సంపద కలిగిన వంశము (కత్తు . . . పలకరన్దు)

(ఆ) ఎటువంటి శత్రువులనైనా జయించగల బలముగల వంశము (శెత్తార్ . . చెయ్యుమ్)

(ఇ) ఏ విధమైన దోషములు లేని వంశం (కుత్తమ్ . . ఇల్లాద)

(ఈ) అద్భుతమైన సౌందర్యం ఈమె వంశానికి సొత్తు (కోవలర్‌దమ్. . పునమయిలే !)

2). ఈ పాశురంలో గోవుల - దూడల ప్రస్తావన కలదు. వాని అంతరార్థం ఏమిటి ?

జ. గోవులనగా వేదములు. ఆ వేదములు నాలుగు అవి :

1. ఋగ్ వేదం 2. యజుర్వేదం 3. సామ వేదం 4. అధర్వణ వేదం

దూడలనగా వేదాంగములు - వేదమునకు అంగముల వంటివి. ఇవి ఆరు అవి :

1. శిక్ష 2. వ్యాకరణం 3. జ్యోతిషం 4. ఛందస్సు 5. కల్పకం 6. నిరుక్తం



3). ఈ గోపిక సౌందర్యాన్ని ఏ ఉపమానాలతో చెప్తుంది ఆండాళ్ ?

జ. అ) బంగారు తీగ వంటిదానా ! (పొఱ్కొడియే !)

ఆ) పుట్టలోనికి ప్రవేశించే పాము పడగ వంటి నడుము గలదానా ?(పుత్తరవల్‌గుల్)

ఇ) అడవిలో సంచరించు నెమలివంటిదానా ! (పునమయిలే !)



4). గోపిక శరీర సౌందర్యాన్ని చెప్పడంలో అంతరార్థమేమిటి ?

జ. శరీరంలోని ఊర్ధ్వ (పై) భాగం ప్రవృత్తిని (కర్మాచరణను)


అధో (క్రింది) భాగం నివృత్తిని (ఫలత్యాగాన్ని)

నడిమి (మధ్య) భాగం అర్థ కామములను (పురుషార్థములను) సూచిస్తుంది.

5). 'ముగిల్ వణ్ణన్' అంటూ పరమాత్మను నీల మేఘశ్యాముడిగా కీర్తించడంలోని అర్థమేమిటి ?

జ. నీలిరంగు అనంతానికి, పరిపూర్ణతకు గుర్తు (ఉదాహరణకు ఆకాశం, సముద్రము మొ॥వి)

ఈ పాశురంలో "నీటితో నిండిన మేఘము వంటి రంగు కలిగిన పరమాత్మను కీర్తిస్తున్నారు".



# పదకొండవ పాశురము



# పన్నెండవ పాశురం

"కనైత్తిళం . . ."

కనైత్తిళం కత్తెరుమై కన్ఱుక్కిరంగి,
నినైత్తు ములైవళియే నిన్ఱుపాల్ శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నఱ్చెల్వన్ తంగాయ్!
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శినత్తినాల్ తెన్నిలంగై క్కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ్ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్

ఈ పాశురంలో నిద్ర మేల్కొల్పబడు గోపిక ఉత్తమమైన ఐశ్వర్యం కలవాని చెల్లెలు.

ఈ గోపిక ఎంత సంపదకల గోపిక అంటే ఆమె ఇంటిలోని లేగదూడలు కల గేదెలు దూడలు తమ వద్దకు మరిక రానందువల్ల పాలు చేపుకు వచ్చి జాలి కలవై అరచుచున్నాయి. దూడలకేమో కడుపు నిండిపోయి మళ్ళీ తల్లి వద్దకు రావడం లేదు. గోప బాలురేమో కావలసినన్ని పాలు పితుకుకొని మిగిలిన తమ పనులకొరకు వెళ్ళిపోయెదరు. ఇక ఈ గేదెలకేమో పాలభారం ఎక్కువై దూడ తన పొదుగులో మూతి పెట్టినట్లు తలంచి పొదుగుల గుండా (సిరముల ద్వారా) పాలు స్రవించుచూ ఉన్నాయి, దానిచే ఈ గోపిక యొక్క ఇల్లంతయు బురద బురద అగుచున్నది. అంతటి మహా ఐశ్వర్య సంపన్నత కలిగిన గోప బాలుని యొక్క చెల్లెలు ఈమె. బహుశ ఈమెను చూచుటకొరకు బాల



కృష్ణుడు ఎన్నోమార్లు ఈ గోప బాలుని స్నేహాన్ని అడ్డుపెట్టుకొని తరచు వీరి ఇంటికి వస్తూ ఉండేవాడేమో! అమ్మా! అంతటి స్వామి ప్రేమ కలిగిన దానా! మేమంతా నీ యింటి ముంగిట నిలచి ఉన్నాము, చల్లని మంచు మా తలలపై పడుచున్నను అట్లే నిలచి ఉన్నాము. మంచు తడి చేతనూ, నీ యింట స్రవించుచున్న పాల వరదల చేతనూ నిలువలేక ఆధారముగా నీ యింటి పై కమ్మిని పట్టుకొని నిలచి ఉన్నాము. అమ్మా మేమంతా దక్షిణ దిక్కునకల లంకాధిపతియైన రావణుని కోపముతో చంపిన మనోభిరాముడైన శ్రీరాముని గానం చేయుచుంటిమి. అది వినికూడ నీవు నీ నోరు విప్పవా! మమ్మేలుకోవా! ఏమీ ఈ గాఢ నిద్ర ! నీ నిద్ర సంగతి, మేము నిన్ను పిలుచుచున్న సంగతి ఊరివారి

అందరికి తెలిసిపోయినది కాని ఇంకనూ నీవు నిద్దుర లేచుట లేదు అని అంటూ నిత్యం - సర్వదేశ సర్వకాల సర్వఅవస్థలయందును స్వధర్మమును కూడా లెక్కచేయని ఈ గోప బాలుడు కృష్ణుని వెంటే తిరగాడుతూ ఉండేవాడట. అంతటి కైంకర్య సంపద కలిగిన వాని చెల్లెలుగా ఈ గోపికను పేర్కొనుచున్నారు.

ఈ పాశురంలో మేల్కొల్పబడు ఆళ్వార్లు "          " ఆళ్వార్లు.

## పన్నెండవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). ఈ పాశురంలో గేదెలు ఏమేమి చేసినట్లుగా కనిపిస్తున్నది ?**

జ. 1. కనైత్తు (అరచి)

2. నినైత్తు (దూడ తన పొదుగులో మూతిపెట్టినట్లు తలంచి)

3. పాల్ శోర (పాలు కార్చగా)

4. ననైత్తు (నానిపోయి)

**2). ఈ గోపిక యొక్క గొప్పతనము ఏమి ?**



జ. ఈ గోపిక మీద ప్రేమతో ఈమె కోసం శ్రీకృష్ణుడు ఈమె అన్నతో స్నేహము చేసాడు. అందరు గోపికలు ఈయన వెంట పడుతుంటే ఈయన మాత్రం ఈ గోపిక వెంట పడుతున్నాడు. ఎంత గొప్పదీ గోపిక కదూ !

**3). బయటి గోపికలు 3 రకాలైన ప్రవాహాలచే నిలబడలేక ఇబ్బంది పడుతున్నారు. ఏమిటవి ?**

జ. 1. గేదెలు విపరీతంగా పాలను వర్షించడం వల్ల - పాలప్రవాహం

2. పైనుండి మంచు పడుతూండటం చేత - మంచు ప్రవాహం


3. లోపలి గోపిక భక్తి పారవశ్యంలో మునిగి ఉండుటచే - కళ్యాణ గుణప్రవాహం.

**4). ఈ రోజు లేపబడు ఏడవ గోపికకు గల గొప్ప యోగ్యత ఏమి ?**

జ. ఈమె పెద్ద నిద్ర కల్గిన గోపిక (పేరుఅక్కమ్)

**5). "నీ సంగతి ఊరిలోని వారందరికి తెలుసులే" అనడంలోని భావమేమిటి ?**

జ. నీవు శ్రీకృష్ణ సంశ్లేషమున ఉన్నట్లు అందరికి తెలిసినది అని భావము. కనుక నీవు లేచివచ్చి నీ ఆనందమును మాతో కలసి అనుభవింపుమని మేల్కొలుపుచున్నారు.



# పన్నెండవ పాశురము

# పదమూడవ పాశురం

"పుళ్లిన్ వాయ్ . . . "

పుళ్ళిన్ వాయ్ కీణ్డానై ప్పొల్లావరక్కనై
క్కిళ్ళిక్కళైన్దానై క్కీర్తిమై పాడిప్పోయ్
పిళ్ళైకళెల్లారుమ్ పావైక్కళమ్ పుక్కార్,
వెళ్ళియెళున్దు వియాళ ముఱంగిత్తు
పుళ్ళుమ్ శిలుమ్బినకాణ్ పోదరిక్కణ్ణినాయ్
కుళ్ళక్కుళిర క్కుడైన్దు నీరాడదే,
పళ్ళిక్కిడత్తియో పావాయ్ నీనన్నాళాల్
కళ్ళమ్ తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్.

ఇంతకు పూర్వం పాశురంలో శ్రీరాముని గురించి కీర్తించడం జరిగింది. దీనితో గోకులంలో పెద్ద అలజడి చెలరేగింది. అదేమంటే మనమున్నది శ్రీకృష్ణుని యుగంలో కదా ! మరి శ్రీరాముణి ఎందుకు మీరు కీర్తిస్తున్నారు అంటూ కొందరు గోపికలు తమ వాదాన్ని వెలిబుచ్చారు. ఆ మాట ఈ మాట చేరి రాముడు గొప్పనా కృష్ణుడు గొప్పనా అనే వరకు పోరాటం మారింది. ఒక వృద్ధ గోపిక ఇరు వర్గాల వారికి రాజీ కుదిర్చి రాముడు కృష్ణుడు ఒకరేనని, ఇద్దరి గానములను ఆనందముగా పాడవలెనని తీర్పు చెప్పినది. ఇక కృష్ణ ప్రేమికులైన ఒక గోపిక స్వామి పరాక్రమమును గురించి పాడుచున్నది.



పక్షి ఆకృతి దాల్చిన బకాసురుని నోరు చీల్చి తనను కాపాడుకొని, మనల్ని కాపాడిన శ్రీకృష్ణుని గుణములను కీర్తించుమమ్మా అని ఒక గోపిక అంటే . . .

దుష్టుడైన రాక్షసుడు రావణాసురుని పది తలలను లీలగా గిల్లి పారవేసిన శ్రీరాముని పరాక్రమమును గానం చేతుమమ్మా అని మరోక గోపిక పాడింది.

ఇరు వర్గాల వారు ఇట్లు కీర్తించుచు లోపల కల గోపికతో ఇట్లు అనుచున్నారు. మన తోటి పిల్లలందరము వ్రత క్షేత్రమును చేరిరి. తుమ్మెదలు కల తామర పూలను పోలిన కన్నులదానా ! లేడి వంటి చూపులు కలదానా ! శుక్రుడు ఉదయించుచున్నాడు, గురుడు అస్తమించుచున్నాడు, పక్షులు కూయుచున్నవి. అమ్మా ! కృష్ణ విరహ తాపం తీరునట్లు చల్లగా స్నానము చేయక పాన్పుపై అట్లే పడుకొని ఉండవేల ? ఓ సుకుమారా స్వభావీ ! ఈ మంచి రోజున నీవు నీకపటమును విడచి మాతో కలసి ఆనందము అనుభవించుము అని అనుచు నిద్ర మేల్కొలుపుతున్నారు.

ఈ పాశురంలో నిద్ర మేల్కొల్పబడు ఆళ్వార్లు “ ” ఆళ్వార్లు.

## పదమూడవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). బకాసుర వధలోని అంతరార్థమేమి ?**

జ. బకము అనగా కొంగ. కొంగ దంభమునకు ప్రతీక. దంభము అనగా లోపల కపటము కలిగి ఉండి బయటికి ఉత్తమునిగా నటించుట. కొంగ నీటిలో ఒంటి కాలుతో తపస్సు చేస్తున్నట్లుగా నటిస్తూ దగ్గరికి చేప వచ్చినప్పుడు మాత్రం తినేస్తూ ఉంటుంది.

శ్రీకృష్ణుడు బకాసురుని నోరు చీల్చి వధించాడు. అనగా దంభమును రూపు మాపాడు అని భావము.

మనము కూడా పూజ చేసుకోవడం మొదలైన ఆచారాలను పాటించే సందర్భాలలో పైకి ఒక విధంగా, లోపల మరొక విధంగా ప్రవర్తిస్తుంటాము. భగవానుడు దీనిని మెచ్చడని గ్రహించాలి.

**2). ఎందరో రాక్షసులున్నా ప్రత్యేకించి రావణునే దుష్టుడని గోపికలు ఎందుకంటున్నారు ? (పొల్లావరక్కనై)**

జ. రావణుడు రాముడి నుండి సీతమ్మను విడదీసిన దుష్టుడు. తల్లినే కోరుకున్న కడు నీచుడు.

**3). పక్షుల ప్రస్తావన ఏఏ పాశురాలలో కలదు ? పక్షులు ఎవరికి ప్రతీక ?**



జ. వెనుక 6, 7 పాశురములలో పక్షుల కలకలము కలదు. తిరిగి 13వ పాశురములో పక్షుల ప్రస్తావన కలదు. (6+7=13 . . ?) పక్షులకు రెండు రెక్కలు తప్పనిసరిగా ఎలా ఉంటాయో ఆచార్యులు కూడా జ్ఞానం, అనుష్ఠానము రెండు కల్గి ఉంటారు.

4). పోదరిక్కణ్ణినాయ్ అనగా నేమి ?

జ. "అరి" అను పదమునకు తుమ్మెద, లేడి, తామరపువ్వు, శత్రువు మొదలైన అర్థములు కలవు. పోదరిక్కణ్ణినాయ్ అనగా :

1. తామర పువ్వు మధ్య తుమ్మెద ఉన్నట్లుగా ఉన్న కన్నులు గలదానా !
2. ఇటు అటు సంచరించుచున్న లేడికళ్లను పోలిన కళ్లు గలదానా !
3. పుష్పములను హరించు కన్నులు కలదానా !

5). ఈ పాశురం నుండి లేపబడు ఆళ్వార్లలో విశేషమేమిటి ?

జ. ఇప్పటి వరకు లేపబడిన ఆళ్వార్లు ఆండాళ్ కంటే ముందు అవతరించిన ఆళ్వార్లు . . . అంటే ఆండాళ్‌కు తిరుముడి సంబంధులు.

ఈ 13వ పాశురం నుండి లేపబడు ఆళ్వార్లు ఆండాళ్‌కు తర్వాత అవతరించిన ఆళ్వార్లు. అంటే ఆండాళ్‌కు తిరువడి సంబంధులు.


6). ఆండాళ్ తర్వాత అవతరించిన ఆళ్వార్లు ఎందరు ? వారు ఆండాళ్ వారసత్వమును ఏవిధంగా పుణికి పుచ్చుకున్నారు ?

జ. ఆండాళ్ తర్వాత అవతరించిన ఆళ్వార్లు ముగ్గురు. వారు :

1. తొండరప్పొడి ఆళ్వార్లు :- వీరు ఆండాళ్ వలె పుష్ప కైంకర్యపరులు
2. తిరుప్పాణియాళ్వార్లు :- వీరు ఆండాళ్ వలే గాన కైంకర్యపరులు
3. తిరుమంగైయాళ్వార్లు :- వీరు ఆండాళ్ వలె మంగళాశాసన కైంకర్యపరులు.

7). 'పుళ్ళుమ్ శిలుమ్బినగాణ్' అంటూ పక్షుల ప్రస్తావన ప్రత్యక్షంగా 6, 13 పాశురములలో కలదు. ఎందుచేత ?

జ. 6వ పాశురంలో పెరియాళ్వార్లు, 13 వ పాశురంలో తొండరప్పొడియాళ్వార్లు స్మరింపబడిరి. వీరిరువురు తోటలు పెంచి భగవానునికి పుష్ప కైంకర్యము చేసిరి. వీరు పూల తోటలతో సంబంధం కలవారు కనుక ఈ రెండు పాశురములలో పక్షుల ప్రస్తావన కలదు.



# పదమూడవ పాశురము



# పదమూడవ పాశురము

## పద్నాలుగవ పాశురం

"ఉజ్గళ్ పుళైక్కడై . . ."

ఉజ్గళ్ పుళైక్కడై త్తోట్టత్తువావియుళ్
శెజ్గళునీర్ వాయ్నెకిళున్దు ఆమ్బల్ వాయ్ కూమ్బినకాణ్,
శెంగల్ పొడిక్కూఱై వెణ్బల్ తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శంగిడువాన్ పోకిన్ఱార్,
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్ వాయ్ పేశుమ్,
నంగాయ్! ఎళున్దిరాయ్! నాణాదాయ్! నావుడైయాయ్!
శంగొడు శక్కర్ మేన్దుమ్ తడక్కైయన్,
పంగయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్.

ఈ పాశురంలో నిద్ర మేల్కొల్పబడు గోపిక ముందురోజు రాత్రి "నేనే అందరిని తెల్లవారు ఝామున మేలుకొల్పుతాను" అని పలికి ఇప్పటికిని నిద్ర మేల్కొనక ఉండినది. అట్టి గోపికను ఈ పాశురంలో మేల్కొలుపుచున్నారు. ఓ పరిపూర్ణురాల ! నీ ఇంటి తోటలో దిగుడు బావిలోని ఎర్రకలువలు వికసించినవి, నల్ల కలువలు ముడుచుకొని పోవుచున్నవి ఇంకను తెల్లవారుతున్నట్లు తెలియరాలేదా ! లే లెమ్మ . . ! అనుచున్నారు. దీనిలోని ఆంతర్యం ఏమిటంటే ముందురోజు రాత్రి కృష్ణుడు, ఈ గోపిక ఇరువురు దాగుడు మూతలాట ఆడిరి. స్వామి ఏమో పుండరీకాక్షుడు అనగా ఎర్ర కలువల వంటి నేత్రములు కలిగినటువంటి వాడు. ఈ గోపెమ్మనేమో అసితేక్షణ అనగా నల్లటి కన్నులు కలిగినది. వెనకనుండి వచ్చిన శ్రీకృష్ణుడు "ఈ గోపిక కళ్ళను మూయటం చేత నల్ల కలువలు ముడుచుకునిపోయినాయి" అని మర్మగర్భంగా పలుకుతున్నారు ఆండాళ్ గోష్ఠి అనగా ముందు రోజు మీరాడిన ఆటలు మాకు తెలుసు అన్న భావన ఈ పాశుర వాక్యములలో ద్యోతకమవుచున్నది.

అమ్మా ! ఎర్రని కాషాయములను దాల్చి తెల్లని పలువరుస కలిగి వైరాగ్యంతో కూడిన సన్యాసులు తమతమ ఆలయములలో ఆరాధన చేయుటకై పోవుచున్నారు (ఇచట తెల్లని పలువరుస సాత్వికమైన ఆహార సేవనానికి చిహ్నము) లెమ్మ ! మమ్ములనందరిని ముందుగానే వచ్చి మేల్కొపుతానని మాట ఇచ్చి మరచితివా ! ఓ లజ్జా విహీనురాల లెమ్మ ! ఓ మాట నేర్పుకలదానా ! శంఖ చక్రములు ధరించిన వాడును, ఆజానుబాహుడు అయిన పుండరీకాక్షుని మహిమను గానము చేయుటకు లేచి రమ్మ అని నిద్ర మేల్కొలుపుచున్నారు.

ఈ పాశురంలో నిద్ర మేల్కొల్పబడు ఆళ్వార్లు "    " ఆళ్వార్లు.

# పద్నాలుగవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

1). ఈ పాశురంలోని 9వ గోపికను మేల్కొలుపుటకు ఏమి గుర్తులు చెప్పుచున్నారు ?

జ. 1. నీ పెరటి తోటలో దిగుడు బావిలోని ఎర్ర కలువలు వికసించినవి, నల్ల కలువలు ముడుచుకొని పోయినవి.

2. ఎఱ్ఱని కాషాయములను దాల్చి తెల్లని పలువరుస కల్గి వైరాగ్యంతో సన్యాసులు ఆలయములకు వెళ్లుచున్నారు.

3. ముందుగానే మేల్కొని వచ్చి మమ్ములందరిని లేపెదనని మాట ఇచ్చిన ఓ పూర్ణులారా ! మరచితివా !

- అని గుర్తు చేయుచూ తెల్లవారినదనడానికి మూడు ప్రమాణములు (గుర్తులు) చెప్పుచున్నారు.

2). ప్రమాణము అనగా నేమి ? అవి ఎన్ని విధములు ?

జ. ప్రమ (సరియైన) జ్ఞానమును కలిగించునది. ఈ ప్రమాణములు 3 విధములు.


1. ప్రత్యక్ష ప్రమాణం :- జ్ఞానేంద్రియాల ద్వారా కలుగు జ్ఞానము. కన్ను, చెవి, ముక్కు, నాలుక, చర్మం (ఇది ఇంద్రియముల వల్ల కలుగు జ్ఞానము).

2. అనుమాన ప్రమాణము:- ఒక దానిని చూచి మరొక దానిని ఊహించుట. పొగను చూసి అక్కడ తప్పక నిప్పు ఉండి ఉంటుంది అని ఊహిస్తాము. అనుమానము అంటే ఊహించడం అని అర్థం. (సందేహించడం కాదు).


3. శబ్ద ప్రమాణం :- పెద్దలు చెప్పిన మాట (ఆప్త వాక్యములు లేక వేద వాక్యము).

3). ఎఱ్ఱ కలువలు వికసించడమేమిటి ? నల్ల కలువలు ముడుచుకొని పోవడమేమిటి ?

జ. ఎఱ్ఱ కలువలు స్వామి నేత్రాలకు ప్రతీక. (పుండరీకాక్షుడు కదా !) నల్ల కలువలు అమ్మవారి నేత్రాలకు ప్రతీక (అసితేక్షణ కదా !) ముందురోజు రాత్రి కృష్ణుడు వెనుక నుండి వచ్చి ఈ గోపిక కళ్ళు మూసి దాగుడు మూతలాడాడు. ఆ విషయాన్ని ఎఱ్ఱ కలువలు, నల్లకలువలు అంటూ గమ్మత్తుగా చెప్తున్నారు.



# పద్నాలుగవ పాశురము



# పద్నాలుగవ పాశురము

# పదిహేనవ పాశురం

“ఎల్లే! ఇళంకిళియే!...”



ఎల్లే! ఇళంకిళియే! ఇన్నముఱంగుదియో,
శిల్లెన్ఱళై యేన్మిన్ నంగైమీర్! పోదరుకిన్ఱేన్,
వల్లై ఉన్ కట్టురైకళ్ పండేయున్ వాయఱితుమ్
వల్లీర్ కళ్ నీంగళే నానేదానాయిడుగ,
వల్లైనీపోదాయ్! ఉనక్కెన్న వేఱుడైయై
ఎల్లారుమ్ పోన్దారో? పోన్దార్ పోన్దెణ్ణిక్కొళ్,
వల్లానై కొన్నానై మాత్తారై మాత్తళిక్క
వల్లనై, మాయనై ప్పాడేలో రెమ్బావాయ్.

ఈ పాశురంలో నిద్ర మేల్కొల్పబడు గోపిక పదవ గోపిక అనగా నిద్దుర మేల్కొల్పబడు గోపికలలో అఖరి గోపిక అన్నమాట. ఈ పాశురంలోని గొప్ప విశేషమేమంటే లోపల ఉన్న గోపికకు, బయట ఉన్న గోపికకు మద్య చిన్నపాటి వాగ్వివాదం జరుగుతుంది. అంతేకాదు సరిగ్గా ఈ పాశురం తిరుప్పావై దివ్య ప్రభందం మొత్తానికి మద్యమ భాగంలో ఉంటుంది. తిరిగి ఈ పాశురంలో సరిగ్గా మధ్యపదమైన " సునేదా నాయిడుగా " అనే పదం చాలా ప్రధానమైనది అనగా దోషమంతయు నాదేలే అని అంగీకరించుట. ఇట్టి భావన మన జీవితంలో చాలా ప్రధానమైనటువంటిది. కొన్ని సందర్భాలలో మనం దోషము చేయనప్పటికి ఆ దోషమును మనపైన వేసుకొని ఊరుకున్నచో ఎంతో మేలు జరుగును. ఉదాహరణకు రామాయణంలో భరతుడి విషయం. తానెటువంటి దోషం చేయనప్పటికి తన తల్లి యొక్క దోషమునే తన దోషంగా ఆరోపించుకొని మహనీయుడైయ్యాడు.

ఇక పాశుర అర్థానికి వస్తే బయటి గోపికలు ఇట్లు నిద్రలేపుతున్నారు. “ఓ లేత చిలుకా! ఇంకనూ నిద్రించుచున్నావా ? ”

లోపలి గోపిక :- జిల్లుమనునట్లుగా పిలువకండి. మీరే పరిపూర్ణులైనటువంటి వారు ( చిలుకా అని, లేత చిలుకా అని బయటి గోపికలు తనను సంబోధించడం లోపలి గోపికకు నచ్చినట్లు లేదని అర్థమవుతుంది.)

బయటి గోపిక:- అమ్మా ! నీ నోటి సంగతి మాకు ముందే తెలుసులే నీవే పరిపూర్ణత కలిగిన దానివి ( అనగా శ్రీకృష్ణుడు లోపలి గోపికతో ఉన్నాడని బయటి గోపికల భావన)

లోపలి గోపిక :- ఈ వాగ్వివాదాన్ని గమనించిన లోపలి గోపిక భగవత్ సంబంధులైన వారితో ఇట్లు వాదన చేయకూడదు అని తలుచుకొని దోషము నాదే అగుగాక అంటూ తన

దోషం ఉన్ననూ లేకున్ననూ తనపై దోషారోపణ చేసుకున్నది.

బయటి గోపిక:- మేమందరము స్వామి వద్దకు వెళ్తుంటే నీ ఒక్కదానికి గల ప్రత్యేకత ఏమి అని ప్రశ్నిస్తున్నారు.

లోపలి గోపిక :- అందరు గోపికలు వచ్చారా - అంటూ ప్రశ్నించింది.

బయటి గోపిక:- అందరూ వచ్చారు తల్లీ ! కావాలంటే బయటకు వచ్చి అందరినీ లెక్కించుకో చాణూర ముష్టికులను సంహరించిన మాయావి అయిన అద్భుతుడైన స్వామిని పాడదాం రండి .

ఈ పాశురంలో నిద్ర మేల్కొల్పబడు గోపిక "తిరుమంగై ఆళ్వార్లు " ప్రతీక.

## పద్నాలుగవ పాశురం - ప్రశ్నలు సమాధానములు

**1). ఇక్కడ చిలుక - అంటే అంతరార్థమేమి ?**

జ. చిలుక అంటే ఆచార్యులు.

చిలుకకు శరీరమంతా పచ్చగాను, ముక్కు ఎర్రగానూ ఉంటుంది. ఆచార్యులకు భగవత్ సంశ్లేషముచే శరీర వైవర్ణ్యము, ముఖమున భగవదనురాగము వ్యక్తమగును.

చిలుక తాను నేర్చిన దానినే పలుకును - ఆచార్యుడు తాను తన గురువు నుండి నేర్చిన దానినే శిష్యులకు మధురముగా ఉపదేశించును.

**2). ఈ పాశురంలో లోపలనున్న గోపికకు, బయటి గోపికలకును జరిగిన వాదన తెల్పుము ?**

జ. బయటి గోపికలు : ఓ ! లేత చిలుకా ! ఇంకా పడుకున్నావేమిటి ?

లోపలి గోపిక : మీరంతా పరిపూర్ణులు ! జివ్వున పిలువకండి వచ్చుచున్నాను.

బయటి గోపికలు : నీవు ఎంత మాటకారివో మాకు ముందే తెలుసు !

లోపలి గోపిక : మీరే మాట నేర్పరులు, అని మళ్లీ సరేలే నేనే మాట నేర్పరినని తన తప్పును ఒప్పుకొని ఇప్పుడు మనం చేయవలసినది ఏమి ? అని అడిగెను.


బయటి గోపికలు : ముందు నీవు లేచి బయటికి రమ్ము. నీ ఒక్కదానికి కల ప్రత్యేకత ఏమి ?

లోపలి గోపిక : అందరూ వచ్చిరా ?

బయటి గోపికలు : అందరూ వచ్చారు. నీవు వచ్చి లెక్క పెట్టుకొనుము.

లోపలి గోపిక : ఇప్పుడు మనం ఏం చేయాలి ?

బయటి గోపికలు : కువలయాపీడమును, చాణూరముష్టికులను, కంసాది రాక్షసులను వధించిన శ్రీకృష్ణ భగవానుని గుణములను పాడుదాము.



# పదిహేనవ పాశురము

# జీవహింస అధర్మమని తెలుసుకోండి !

1. జంతువుల మొర ఆలకించండి ! అవి కూడా దేవుని బిడ్డలేనని తెలుసుకోండి !
2. దేహాలను చూసి మీరు, మేము అని భావిస్తాం. కాని ఆత్మను చూసి అంతా ఒకే తండ్రి అయిన దేవుని బిడ్డలమని తెలుసుకోండి !
3. ఒక తండ్రి బిడ్డలంతా సోదరులవుతారు కాని విరోధులు కారు. సోదర జీవులను ప్రేమించాలి కాని హింసించకూడదని తెలుసుకోండి !
4. మన శరీరానికున్న బాధలే, పరుల, జంతువుల శరీరాలకు కూడా ఉంటాయని తెలుసుకోండి !
5. మేము చంపలేదు అని భావించకండి ! తినేవాడుంటేనే చంపేవాడు చంపుతాడని తెలుసుకోండి !
6. బ్రతకటానికి జీవులను హింసించనవసరం లేదు, కాయగూరలు చాలని తెలుసుకోండి !
7. శవం చూడటానికే అసహ్యంగా వుంటుంది. అది నాలుకపై ఎలా ఉంచుకోగలమండి !
8. కాటిలో వేసే శవాన్ని వండి అది కడుపులో వేస్తున్నామని తెలుసుకోండి !
9. కాటికి పోయే వాటిని పీనుగ అంటారు, వాటిని కడుపులో వుంచుకోకూడదని తెలుసుకోండి !
10. అమృతాహారం వదిలి, రక్తపు కూడుతో జీవించకూడదని తెలుసుకోండి !
11. హింసను వదలాలి, మంచిని ఆచరించాలి. అంతే కాని తర్కించరాదని తెలుసుకోండి !
12. కోడి గుడ్డు శాకాహారం కాదని తెలుసుకోండి !
13. ఆకులు తిని మేకలు కొండ లెక్కుతుంటే మేకలు తిని మానవులు మంచాలు ఎక్కుతున్నారని తెలుసుకోండి !
14. ప్రాణం పోయలేని మనకు ప్రాణం తీసే హక్కు లేదని తెలుసుకోండి !
15. హింసే పాపమని, పాపమే రోగమని తెలుసుకోండి !
16. పాపం వల్ల పక్షవాతం వస్తే ఆ బాధ అనుభవిస్తూ కూడా పావురం మాంసం తింటూ, రక్తం రాసుకుంటూ, ఇంకా హింసచేస్తే మన బ్రతుకు ఏమవుతుందో తెలుసుకోండి !

# Visited the Site for Proposed Goshala

## at Mankal (Vill) Maheshvaram (Man) Hyd.,



Talking with Sri Dattatreya Asramam Committee Members

Looking the Site for Sree Gokulam and Goshala with the Committe Members at Mankhal Village Maheshwaram Mandal







Discussing about the Sree Gokulam with Committee members and Farmers





Kaarteeka Deeparchana At

Sri Laxmi Narasimha Swami Temple

at Simha Giri, kottagunj, Palamuru.












Programme of

Sreeman Maringanti Srirangaacharya Smaraka Puraskara Pradanam - 2009



Giving the Memorandam to The Governer of Andhra Pradesh
Sri Tiwari by Tiruppavai Kokila Manjulasree Founder of
Sree Seva Foundation

Sub : Requesting for Recognisation of the Cow as a National Animal.

Date : 13-11-09 Place : Hyderabad.






Respected Governer of Andhra Pradesh
Sriman Tiwari Garu asking Tiruppavai Kokila Manjulasree
about the Sree Seva Foundation,
reading the Slokas (Sticker) of Tulasi, Cow, Kumkum.




సంకల్పం...

Vartha Daily



13న గోవు

జాతీయ పశువుగా ప్రకటన

Sakshi daily


'గోవును జాతీయ పశువుగా గుర్తించాలి'

Andhra Jyothi daily


గోవును జాతీయ పశువుగా ప్రకటించాలి

Andhra Prabha daily


గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

Eenadu Daily

Meeting Held on 13-11-2009 at Narendra Bhavan, Kachiguda, about the Cow to Recognise it as a National Animal

News coverage in Daily News Papers.





Sree Tiruppavai kokila Manjulasree at the Programme of Marriage for Sri Tulasi and Amla





Pravachanam and Puja





Meeting



Felicitation






Cows Caught by the Boinpally Police which are Sending to Slaughter House



Sub Inspector of Police Boinpally **Mr. Sataiah** at the Press meet announsing the Rescued Cows being handovered to
Sree Seva Foundation

Cows Transporting to goshala of
Sree Seva Foundation
at Mankal (V) Maheshwaram (M), Hyd., with Police Protection









# గో ప్రాణదానం చెయ్యండి

భారతీయులందరికీ పాలిచ్చి పాలించే గోమాతకు కష్టకాలం కలిగింది. బక్రీద్ పండుగ సందర్భంగా వందలాది దేశీయ గోవులు, దూడలు, సంప్రదాయ వ్యవసాయానికి పట్టుకొమ్మలైన ఎద్దులు కబేళాలకు (Slaughter house) కు చట్ట విరుద్ధంగా తరలింపబడుతున్నాయి.



పోలీసువారి సహాయంతో గోవులను శ్రీ సేవా ఫౌండేషన్ గోశాలకు తరలిస్తున్న చిత్రం

శ్రీ తిరుప్పావై కోకిల మంజులశ్రీ గారి ఆశీస్సులతో శ్రీ సేవా ఫౌండేషన్ కార్యకర్తలు పగలనక, రాత్రనక ఆహార నిద్రల గురించి లెక్కచేయక అనేక చెక్‌పోస్టుల వద్ద అక్రమంగా తరలిస్తున్న **200** గోవులను (ఇప్పటికి) కాపాడి మన మహేశ్వర మండలంలోని గోశాలలో సంరక్షణ బాధ్యత చేపట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో Compensation, Cow - Veternary, minimum maintenance, Transportation & Court expenditures రమారమి ఒక ఆవుకు **2,000/-** or $50 అగుచున్నది. కావున దాతలు ఈ సందర్భంగా ముందుకు రావలసిందిగా కోరుచున్నాము. మీ చిన్న విరాళం గోవు మాత ప్రాణాలను కాపాడుతుంది.



Paypal పంపదలచిన వారు sreeseva@gmail.com,

Cheque or DD or Online ద్వారా పంపతలచిన వారు

| | | |
|---|---|---|
| Account Name | : | Sree Seva Foundation, |
| Bank | : | State Bank of India |
| A/C No | : | 30794656952 |
| Branch Code | : | 07641 |
| Branch | : | Barkatpura |
| City | : | Hyderabad - 27 |

లేదా ఈ క్రింది అడ్రస్ కు పంపవచ్చు.

శ్రీ సేవా ఫౌండేషన్
H.No. 3-4-829/A/1,
First Floor, BJP Office Lane,
Barkatpura, Hyderabad, -27.

ఓం శ్రీ గోమాత్రే నమః



గోసంరక్షణ విషయంలో మనకు సహకరించిన పోలీసు అధికారులు - జరిగిన విషయాన్ని మీడియాకు వివరిస్తూ .










**Programme of
Srimad BhagavathGeeta
Yagna Mahostavam
on Occassion of
Geeta Jayanti
at Raaja Peta, Nalgonda (D)
on Dated: 28-11-09**






**SREE NAMA**
**CONSTRUCTIONS**

Cont : 9885944944



**SREE**
**PUBLICATIONS**

*Bhakti Ante ?*




**Contact No.**
**9912577606,**
**9849272353**




శ్రీ సేవా ఫౌండేషన్

H.No. 3-4-829/A/1, First Floor, Barkatpura Chaman, BJP Office Lane, Hyderabad.
Phone ; 040- 27550134, 9849272353
E-mail ID: sreesevafoundation@gmail.com
www.sreeseva.org, www.manjulasree.com